మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 26.04.2026 | సంపుటి : 01 | సంచిక : 110 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 26.04.2026 | Volume : 01 | Issue : 110 | Pages : 12 | Cost : 2/- |

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

- తెలంగాణలో వచ్చేది బిజెపియే..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



హైదరాబాద్,ఏప్రిల్ 25 : కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల మిగతా2లో...

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

- జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్ 25 : హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ పైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని మిగతా2లో...





## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

- గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 25 : తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. మిగతా2లో...

## ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

- సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించాం
- ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం




## తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

- కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం
- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా..
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత



హైదరాబాద్,ఏప్రిల్ 25 : తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం మిగతా2లో...



### అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

- ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- 27న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు
- ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు

హైదరాబాద్,ఏప్రిల్ 25 : బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను మిగతా2లో...

### మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

- లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి
- టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్: మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్ 25: మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్కే భవన్‌లో సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా2లో...

## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే...

- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



కోల్‌కతా,ఏప్రిల్ 25 ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని మిగతా2లో...

## ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం




అమరావతి,ఏప్రిల్ 25 : ఎపి హైకోర్టు తొలి మహిళా సిజె గా జస్టిస్ లీసా గిల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవ న్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ మిగతా2లో...

## మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ పర్యటన

- రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు



హైదరాబాద్,ఏప్రిల్ 25 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ మిగతా2లో...

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది.

నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు.

తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

(మొదటి పేజీ తరువాయి)

స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్-÷బైర్ బాడీ రాకెట్. కార్బన్ బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

# ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

**హైదరాబాద్,ఏప్రిల్ 25:** తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటి వరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

- కార్మికులతో చర్చించి పరిష్కరించిన ఘనత కాంగ్రెస్‌ది
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :**బీఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు.

శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్‌కి టికెట్స్ ఇస్తాం. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.

# మెట్రో చైర్మన్‌గా సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :**హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్న వాటాలన్నీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీలోగా సుమారు రూ.15 వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానుంది. ఈ మార్పుల నేపథ్యంలో మెట్రో రైల్ బోర్డులో కీలక నియామకాలు కూడా జరిగాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును బోర్డు చైర్మన్‌గా నియమించింది. మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాగనున్నారు.

అలాగే బోర్డు డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్,÷నాన్స్ సెక్రటరీ సుల్తానియా, అలాగే శివధర్ రెడ్డిని తెలంగాణ సర్కార్ నియమించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి. షేర్ అలాట్‌మెంట్‌కు కూడా ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

# మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

# ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు హాజరయ్యారు. జస్టిస్ లీసా గిల్‌కు న్యాయవ్య వస్థలో 35 ఏళ్లకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్పాల్ సింగ్ బ్రార్ కుమార్తెన జస్టిస్ లీసా గిల్ నవంబర్ 17, 1966 న చండీగఢ్‌లో జన్మించారు. పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ-ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయ వాదిగా నమోదు చేసుకుని, పంజాబ్-హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 24 ఏళ్ల పాటు సివిల్, క్రిమినల్, రెవెన్యూ విభాగాలలకు సంబంధించిన కేసులు వాదించారు.ఆపై చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతానికి సుదీర్ఘకాలం ప్రభుత్వ న్యాయవాదిగా, పలు బోర్డులు, కార్పొరేషన్లకు ప్రతినిధిగా పనిచేశారు. 2014 మార్చి 31న పంజాబ్-హరియాణా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తన కెరీర్‌లో ఎన్నో సంచలన తీర్పులను జస్టిస్ లీసా గిల్ వెలువరించారు. సుప్రీంకోర్టు కొలీజియం 'అడ్వాన్స్ ట్రాన్స్‌ఫర్' పాలసీలో భాగంగా ఈ ఏడాది మార్చిలోనే ఎపి హైకోర్టు కు బదిలీపై వచ్చారు. 2028 నవంబర్ 16 వరకూ ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతారు. హైకోర్టు సిజె జస్టిస్ లిసా గిల్‌కు సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముందే అభినందనలు తెలిపారు. సమావేశమై పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచా రం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం.రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

# అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,ఏప్రిల్ 25:**గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐఘాజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలు లేకుండా నామినేటెడ్ పదవులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

● గుగులోతు నీలా హేమ్లా నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 25:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానంలో బాధ్యతలు అప్పగించాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బిఆర్ఎస్ నాయకులు, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహిస్తే ఓటమి తప్పదనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ కు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, కౌలు రైతులకు సహాయం, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి సమస్యల పరిష్కారం, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతు భరోసా అమలు ఆలస్యమవడం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని, సాగు కాలంలో రైతులు ఎరువుల కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కౌలు రైతులు, రైతు కూలీలు ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతులు మళ్లీ విద్యుత్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు.గత ప్రభుత్వ కాలంలో రైతులకు భరోసా, సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయానికి ప్రాధాన్యత ఉండేదని, ప్రస్తుతం రైతుల్లో నిరాశ పెరిగిందని విమర్శించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్, నరేందర్ నాయక్, బాలు నాయక్, నాగు నాయక్, మాజీ నీటి సంఘం డైరెక్టర్ గుగులోతు వెంకట్ రామ్ నాయక్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వేడిలో ప్రజలకు చల్లని నీరు అందుబాటు

● రామసహాయం నరేష్ రెడ్డి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం.





**తిరుమలాయపాలెం, ప్రజావాణి:** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా పడమటి తండాలో చలివేంద్రాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎండాకాలంలో ప్రయాణికులు, కూలీలు, వృద్ధులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ గ్రామ ప్రజలకు, వెళ్లే రాకపోకల వారికి చల్లని తాగునీరు అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక సేవకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్రమైన నీరు అందించడం ముఖ్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పడమటి తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ కమల రూప్ సింగ్, దమ్మాయిగూడెం సరస్వతి విద్యాలయం చైర్మన్ బానోత్ శ్రీనివాస్, గుగులోత్ రమేష్, భూక్య కోటి, భూక్య పతాన్, భూక్య పండు, గుగులోత్ లాలు, వెంకన్న, ఇస్లావత్ మంగు, ఇస్లావత్ లింగా, ఇస్లావత్ బాలు, మూడు ముని కుమార్, భూక్య అశోక్, బానోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి

- రాయపోల్ మండల కేంద్రంలో
- సీసి పనులకు శంకుస్థాపన.
- గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు
- దిశ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి.





**రాయపోల్ ఎప్రిల్ 25( ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముందుకు సాగుతున్నట్లు గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు. సిద్దిపేట జిల్లా దిశ కమిటీ సభ్యులు బాగన్న గారి రవీందర్ ఉప సర్పంచ్ హనుమంతు రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 17 లక్షల రూపాయలను మంజూరు చేయగా. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు చిన్నదిగా ఉండడంతో గ్రామస్తుల సహకారంతో రోడ్లు వేల్పు చేశారు. సిసి రోడ్డు వేయడంతో వాహనాల రాకపోగాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని. గతంలో ఇరుకైన రహదారి ఉండడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉండేది. అయితే ఇట్టకేలకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ. సిసి రోడ్లు వేయడంతో రోడ్డు విస్తరణ జరుగుతుండడంతో రాయపోల్ మండల కేంద్రానికి కొత్తదనం వచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శి శివకుమార్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి. బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి. గ్రామ ఇంచార్జి రాజు గౌడ్. పాల సెంటర్ చైర్మన్ సత్తు గారి యాదవ్ రెడ్డి. వార్డు సభ్యులు జోగు నరసింహులు. నాయకులు లింగారెడ్డి దేశమంత. రెడ్డి. వార్డు సభ్యులు . గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కోసం కోర్టు మెట్లు ఎక్కిన అన్నదమ్ములు

- కేసును చూసి షాక్ కు గురైన జడ్జి.. విచిత్ర సంఘటన...
- ఏడు, ఎనిమిది పదుల వయసులో తల్లి కోసం పంచాయతీ..
- జన్మకు కారణం తండ్రైన.. జన్మనిచేది తల్లెకదా...



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 25):** హైకోర్ట్ విచిత్రమైన ఒక కేసు, కలిసుంటే కలదుసుఖం, అన్నదమ్ములు అంటే రామలక్ష్మణుడుల ఉండాలి అని అంటారు. కదా మరి ఈ కేసు వివరాలు తెలుసుకుందాం. ఇటీవల హైకోర్ట్ లో ఒక కేసు బెంచ్ ముందుకొచ్చింది. జడ్జి కేసు చదువుతుండగా కేసు వేసిన వారు అన్న దమ్ములు. అన్న వయస్సు 80 సంవత్సరాలు, తమ్ముని వయస్సు 70 సంవత్సరాలు. బహుశా ఇది ఆస్తికి సంభందించిన కేసు ఏమో! ఇంత పెద్ద వయస్సులో వీరికి ఆస్తి ఎందుకో అనుకుంటూ, కేసు పూర్తిగా చదివాకా జడ్జికి దిమ్మ దిరిగి కంఘు తిన్నాడు. ఇంత వరకు ఇటువంటి కేసు తన ముందుకు రాలేదు. వారికి ఆస్తి, పాస్తులు కూడ ఎక్కువ లేవు. కేసు పూర్వపరాలు ఏమిటంటే తన అన్న వద్ద తల్లి వయసు 110 (సం.రాలు) గత 40 సం.రాలుగా ఉంటుంది. ఆలనా, పాలన, మంచి, చెడు అన్ని బాగానే చూసుకుంటాడు. తమ్ముని బాధ ఏమిటంటే తన తల్లిని తన వద్దకు పంపమని, సంవత్సరాల తరబడి ప్రాదేయబడ్డా కూడ తన అన్న తల్లిని తమ్ముని వద్దకు పంపడం లేదు. జడ్జి ఇద్దరినీ పిలిచి విడి విడిగా మీరే ఒక నిర్ణయానికి రండి అని అడిగాడు, కానీ ఇద్దరు అన్నదమ్ములు కూడ తల్లి తన వద్దనే ఉండాలని పట్టుబట్టారు. చివరికి తల్లిని స్ట్రెచ్చర్ లో కోర్టులో హాజరుపర్చారు. జడ్జి తల్లిని అడిగాడు ఎవరి వద్ద ఉంటావు అని, అప్పుడు ఆ తల్లి తనకు ఇద్దరు కుమారులు సమానమేననీ, ఇంతకన్నా ఏమి చెప్పలేనని, మీరు ఏం చెప్తే, అది చేస్తాను, నేను ఎవరి దగ్గర ఉండమంటే అక్కడ ఉంటాను, కానీ నేను ఎవరి మనసును గాయ పరిచలేను అంది.జడ్జి ఇద్దరన్నదమ్ముల ఆరోగ్య సమాచారం సేకరించి, తల్లిని తమ్ముని వద్ద ఉండాలని ఆదేశించాడు.ఆ ఆదేశాలతో అన్న అక్కడే కుప్పకూలి పోయాడు. ప్రేమ అంటే ఇది. ఈ రోజుల్లో తల్లితండ్రులను పోషించలేక కొట్టి, చంపడమో, లేక వృద్ధ శ్రమంలో చేర్పించడమో,లేక వంతుల వారిగా పోషించడమో చూస్తున్నాము.కానీ ఇటువంటి కేసు వినలేదు.తల్లితండ్రుల పాదాల కింద స్వర్గం ఉంటుందని ఎంత మందికి తెలుసు. అందుకే తమ పిల్లలకు చిన్నప్పటి నుండి ఇంట్లో, బడులలో వారి విలువలను గుర్తించేటట్లు బోధించాలి.ఆ తల్లి చాలా అదృష్టవంతు రాలు. ఆ కొడుకులు ఇద్దరు చాలా ఉత్తమ సంతానం.

## జోగంపల్లి మిషన్ భగీరథ ప్లాంట్‌లో అక్రమాలు:రాజకీయ పదవుల్లో ఉంటూ ఉద్యోగాలా

**ప్రజావాణి శాయంపేట** మండలం జోగంపల్లి గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్‌లో రాజకీయ నాయకుల అండదండలతో సాగుతున్న అక్రమాలపై జాతీయ మానవ హక్కుల కమిటీ శాయంపేట మండల అధ్యక్షులు మరియు జోగంపల్లి మాజీ ఉపసర్పంచ్ ఏదుల రాజశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌లో జరుగుతున్న అక్రమాలను ఎండగట్టారు.అధికార దుర్వినియోగం ద్వంద్వ ప్రయోజనాలు గ్రామంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లుగా కొనసాగుతున్న ప్రజా ప్రతినిధులు, మిషన్ భగీరథ ప్లాంట్‌లో ఉద్యోగాలను కూడా అనుభవిస్తూ ద్వంద్వ ప్రయోజనాలు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ఒకవైపు రాజకీయ పదవుల్లో ఉంటూ, మరోవైపు ప్రభుత్వ వేతనం పొందడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.విధులకు గైర్హాజరు -- అకౌంట్లలో జీతాలు: సదరు వ్యక్తులు ప్లాంట్‌కు వెళ్లి విధులు నిర్వహించకుండా నిత్యం డుమ్మా కొడుతున్నారని, అయినప్పటికీ అధికారుల అండదండలతో ప్రతి నెలా వారి ఖాతాల్లో జీతాలు జమ అవుతున్నాయని రాజశేఖర్ విమర్శించారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ అక్రమాలు జరుగుతున్నాయని, అర్హులైన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ఇలాంటి వారు పదవులను అడ్డం పెట్టుకుని నిరుద్యోగుల పొట్ట కొట్టడం శోచనీయమని అన్నారు.తక్షణమే చర్యలు తీసుకోవాలి:రాజకీయ పదవుల్లో ఉన్న వారిని వెంటనే మిషన్ భగీరథ ఉద్యోగాల నుండి తొలగించాలని, వారి స్థానంలో గ్రామంలోని అర్హులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని, లేనిపక్షంలో నిరుద్యోగుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు


# గౌడ అన్నదాన సత్రానికి విరాళాల సేకరణ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 25:** మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరగనున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమానికి ప్రతి గౌడ కులస్తుడు సహకరించాలని గౌడ అన్నదాన సత్రం చైర్మన్ దొంతగాని రాములు గౌడ్ కోరారు. మండలంలోని సర్వారం గ్రామంలో శనివారం గౌడ అన్నదాన సత్రం తరపున విరాళాల సేకరణకు ఆయన శ్రీకారం చుట్టారు. మట్టపల్లి క్షేత్రంలో భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు కౌండిన్య వంశీయులు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గౌడ అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి గుండు గురవయ్య గౌడ్, కార్యదర్శి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని, భక్తి భావంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల అంజయ్య, యరగాని గురవయ్య, బత్తిని సీతారాములు, దొంతగాని మట్టపల్లి, పెండెం కోటేశ్వరరావు, గుండు బాలకృష్ణ, పెండెం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ టీడీపీ మండల అధ్యక్షుడికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐ టిడిపి ఎటపాక మండల అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ రూ; 20,000/- లు అందించిన ఎమ్మెల్యే శిరీషాదేవి






**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం ఏప్రిల్. 25:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఐ-టీడీపీ మండల అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలవటం బాధాకరమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. శనివారం ఉదయం ఈ ప్రమాదం జరిగినట్లు విషయం తెలుసుకున్న ఆమె స్పందించారు. వెంటనే ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్న ఆమె రూ;20000/- లు ఫోన్ పే చేసి మెరుగైన వైద్యం చేయించాలని కోరారు. గాయపడిన శ్రీకాంత్ ను భద్రాచలంలోని ప్రైవేట్ (నేతాజీ) ఆస్పత్రిలోచికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిని సందర్శించి పరామర్శించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట ప్రజావాణి ఏప్రిల్ 25:** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామపంచాయతీ దురదపాడు గ్రామానికి చెందిన లంకా వినోద్, హేమలత దంపతుల చిన్నారి పాప హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి నందు హెర్నియా ఌ బ్రెయిన్ ఇన్ఫెక్షన్తో ట్రీట్మెంట్ పొందుతుండగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆసుపత్రిని సందర్శించి వారిని కలుసుకొని పాప ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లకు సూచించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రామగుండం కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం





**ప్రజావాణి// గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్‌లో కార్మికుల సంఖ్య పెంచి, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కవ్వంపల్లి సతీష్ కోరారు. ఈ మేరకు మేయర్ మహంకాళి స్వామి, అడిషనల్ కలెక్టర్-కమిషనర్ అరుణశ్రీలను కలిసి వినతిపత్రం సమర్పించారు.60 డివిజన్లు ఉన్నప్పటికీ కార్మికుల సంఖ్య తక్కువగా ఉందని, వెంటనే కొత్త సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు షూస్, డ్రెస్సులు, పనిముట్లు, వేసవిలో మజ్జిగ ప్యాకెట్లు, హెల్త్ కార్డులు అందించాలని కోరారు.అలాగే ఔట్సోర్సింగ్ కార్మికులకు జూ×, ాఖీ సౌకర్యాలు కల్పించి, ప్రతి డివిజన్‌లో మున్సిపల్ ట్రాలీలు, డ్రైవర్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన మండల తహసీల్దార్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 25:** జనాభా లెక్కల సేకరణలో భాగంగా మొదటి దశలో జరగనున్న ఇండ్ల జాబితా గృహ గణనకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు లో సూపర్వైజర్స్ మరియు ఎన్యుమరేటర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ స్రవంతి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 11 నుండి జూన్ 9 వరకు జరగనున్న ఇళ్ల జాబితా గృహ గణన లో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని జాతీయ అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములైనందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇంటికి వచ్చిన అధికారికి ఖచ్చితమైన సమాచారం అందించాలని ఈ సమాచారం అంతా గోప్యంగా ఉంచబడుతుందని ఈ సందర్భంగా అన్నారు.అలాగే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన చేసుకునే అవకాశం ఉన్నది కనుక ఉపాధ్యాయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవడమే కాకుండా తమ సమీప బంధుమిత్రులకు కూడా అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో స్వీకరణ ప్రక్రియ జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లుగా గోదేశి దయాకర్, రణబోతు రవీందర్, అసిస్టెంట్ గణాంక అధికారి గోపి, టెక్నికల్ అసిస్టెంట్ ఆలీ లతోపాటు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రఘు అన్న చేరికకు గిరిజనులు భారీగా తరలి రావాలి

- బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 25** ఓజో ఫౌండేషన్ అధినేత హుజూర్నగర్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ అనేకమంది మన్ననలు పొందిన పిల్లుట్ల రఘు రేపు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా గరేడేపల్లి మండల పరిధిలో ఉన్న గిరిజనులందరూ భారీగా తరలివచ్చి రఘు అన్న చేరికను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు గరేడేపల్లి లో మాట్లాడుతూ పిల్లుట్ల రఘు అనేక సేవా కార్యక్రమాలు చేసి హుజూర్నగర్ నియోజకవర్గం లో యువత బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తను పలకరించే వ్యక్తి పిలుట్ల రఘు అని అన్నారు రేపు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అందరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా గిరిజనులు గిరిజన మహిళలు యువకులు ప్రతి ఒక్కరు రావాలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఏర్పాటు చేయబోతున్న క్రషర్ క్వారీ అనుమతి రద్దు చేయాలి



**ప్రజావాణి శాయంపేట** :మండలంలోని పత్తిపాక గ్రామంలో శ్రీ వెంకటేశ్వర క్రషర్ రద్దు పై అనేకసార్లు పోరాడాం అయినా ప్రభుత్వ అధికారులు లంచాలకు దిగజారి క్రషర్ అనుమతి 13 సంవత్సరాల క్రితం ఇచ్చారు. ఇందులో భాగంగా మరో క్రషర్ నూతనంగా వెలబడబోతున్న తరుణంలో గ్రామంలోని ప్రజలు రైతులు ఇప్పటికే అనేకసార్లు నష్టపోయారు. ఈ నష్టంలో రైతులు గ్రామ ప్రజలు ఎవరికి చెప్పలేక గ్రామంలో కరపత్రాల ద్వారా నూతన క్రషర్ అనుమతి రద్దు చేయాలని యుద్ధం మొదలుపెట్టామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు,కొత్తగా ఏర్పాటు చేయడానికి సన్న హాలు జరుగుతున్నాయని కొత్తగా ఏర్పాటు చేయబోయే క్రషర్ వద్దని రెండు నెలలుగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కలెక్టర్,ఎమ్మార్వో, ఆర్డీవో పొల్యూషన్, మైనింగ్ డిపార్ట్మెంట్ కు పలుమార్లు మెమొరండం అందజేసిన కూడా అధికారులు స్పందించకుండా వ్యవహరించడం చాలా బాధాకరమని ఇకనైనా అధికారులు గ్రామ ప్రజల యొక్క నష్టాలను గుర్తించి నూతనంగా ఏర్పాటుకు చేస్తున్నటువంటి స్టోన్ క్రషర్ ను రద్దు చేయాలని, పాత క్రషర్ అనుమతులు రద్దు చేయాలని గ్రామ ప్రజలు కు కరపత్రాలతో ఆందోళన వ్యక్తం తెలియజేస్తూ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# కల్లేపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బెజ్జంకి, ఏప్రిల్ 25(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లెపల్లి గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులిక్రిష్ణ,కాంగ్రెస్ నాయకులు దామోదర్,మండల అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ మోహన్ తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలలో మీ యొక్క ధాన్యాన్ని పోసి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని, రైతులెవ్వరు అధైర్య పడవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రల రాజు, గాజె శ్రీను, భైర సంతోష్, లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్ ,ఎపీఎం పర్శరాములు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్య బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె

- పాముకాటు బాధితునికి 2,00,000 రూపాయల ఎల్ఓసి





**అశ్వారావుపేట,ప్రజావాణి, ఏప్రిల్ 25:**అశ్వారావుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అనారోగ్య బాధితులకు అనుక్షణం అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో తన సిఫారసు ద్వారా ట్రీట్మెంట్ పొందుతున్న వారి నియోజక వర్గంలోని అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన బోడా రవి,దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన రాజిని సూరమ్మ , చంద్రుగొండ మండలం గుర్రంగూడెం గ్రామానికి చెందిన పద్దం సులోచన, ఎల్ఓసి ల ద్వారా ఉచిత ట్రీట్మెంట్ పొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన గౌర పెద్దిరాజు, పాముకాటుకు గురై ట్రీట్మెంట్ పొందుతుండగా అవసరమైన రెండు లక్షల రూపాయలను ఎల్ఓసి మంజూరు చేయించి బాధితునికి స్వయంగా అందజేసి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత డాక్టర్లకు సూచించారు.

# గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు

- ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వేసవి శిక్షణ శిబిరం..
- శిబిరం ప్రారంభానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే
- గిరిజన విద్యార్థులకు వేసవి శిక్షణ గొప్పవరం







**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 25):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటూ తనకు నచ్చిన క్రీడలలో తర్ఫీదు పొంది నేషనల్ స్థాయిలో పాల్గొనడంతో పాటు, కళల పట్ల కూడా మక్కువ చూపించి, మీలోని ప్రతిభను, నైపుణ్యాలను పదిమంది గుర్తుంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం రోజు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి" ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాల సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మా పిల్లలు బాగా చదివి ప్రయోజకులవుతారని,అనే నమ్మకముతో ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పనిసరిగా మీరందరూ బాగా చదివి వృద్ధిలోకి రావాలని, సమ్మర్ క్యాంపులు నిర్వహించేది విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసి, వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఇటువంటి క్యాంపులు నిర్వహిస్తారని దానిని విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఇప్పటి నుండే భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఒక గోల్ అనేది మనసులో ఏర్పాటు చేసుకోవాలని, అందుకు తగినట్లు కష్టమైన పనినైనా ఇష్టంగా ఎలా చేస్తామో అలాగే చదువులో కూడా ముందుండాలని అన్నారు.అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు 15 రోజుల పాటు జరిగే సమ్మర్ క్యాంపులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చదివే విద్యార్థిని, విద్యార్థులు మీరు చదివే సబ్జెక్టులతో పాటు యోగ, డాన్స్, వివిధ క్రీడలు, బొమ్మల పెయింటింగ్, కుట్లు, అల్లికలు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, డాన్సింగ్, క్లాసికల్ డాన్స్, ఫోక్ డాన్స్, వ్యాసరచన పోటీలు, ఒక్క నిమిషం ప్రసంగాలు, దేశభక్తి గీతాలు పాడటం వంటి శిక్షణలు సరదా సరదాగా జరిగే కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులు మంచిగా నేర్చుకునే అవకాశం వచ్చిందని, ఇటువంటి కళలు, కల్చరల్ యాక్టివిటీస్ నేర్చుకుంటే మనలో కాన్ఫిడెన్స్ పెరుగుతుందని, చదువులో ఎలా మంచి మార్కులు తెచ్చుకుంటామనీ పట్టుదలగా ఉంటామో, ఈ కళా నైపుణ్యం ఉన్నవారు పబ్లిక్ లో ఎటువంటి భయం లేకుండా మాట్లాడడం అలాగే స్టేజ్ ఫియర్ లేకుండా మనలో కొత్త ఉత్సాహంతో మనసు ఉరకలు వేస్తుందని అన్నారు. చదువులో రాణిస్తే ఎంత మంచి గుర్తింపు వస్తుందో, ఆటపాటలు, కల్చరల్ పట్ల కూడా మక్కువ చూపించి బాగా నేర్చుకొని రాణిస్తే అంత గుర్తింపు వస్తుందని, ఈ 15 రోజుల క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా శిక్షణ తీసుకొని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు మీ ఇంటి వద్ద రిహర్సల్ చేస్తూ ఉండాలని అన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలోగల 50 ఉన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు 200 మందిని ఎంపిక చేసి వందమంది బాలికలకు బాలికల గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో, వందమంది బాలురకు వికాసం పాఠశాలలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపులను సక్రమంగా నిర్వహించడానికి ప్రత్యేకంగా క్యాంప్ ఇన్చార్జిలను, నిపుణులైన ఆర్పీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపులో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, క్యాంప్ ఇంచార్జ్ సుభద్ర, నాగరాజు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపేటలో బాల్యవివాహంపై అధికారుల దాడి

- అడ్డుకున్న అధికారులు.. చట్ట విరుద్ధమని స్పష్టం.
- సిడబ్ల్యుసి ఎదుట హాజరు పరిచేందుకు బాలిక సిరిసిల్లకు తరలింపు.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి:**ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో నిర్వహించేందుకు సిద్ధమైన బాల్యవివాహాన్ని అధికారులు శనివారం ఛేదించారు. పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్న గ్రామానికి చేరుకున్న అధికారుల బృందం వివాహాన్ని నిలిపివేసి బాలికను సంరక్షణ కోసం సిరిసిల్లకు తరలించింది. గ్రామంలో బాల్యవివాహం జరుగుతోందని రెండు రోజుల క్రితం 1098కు ఫిర్యాదు అందడంతో తహసీల్దార్ సుజాత ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఉమారాణి, సూపర్వైజర్ వనిత, డీసీపీఓ కవిత, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, పోలీసు సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు.బాలిక తల్లిదండ్రులను ప్రశ్నించగా సరైన వివరాలు ఇవ్వకుండా అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. దీంతో అధికారులు నేరుగా బాలిక చదివిన పాఠశాలకు వెళ్లి రికార్డులు పరిశీలించగా, ఆమె జన్మతేది 24-08-2009గా నమోదై ఉన్నట్లు తేలింది. దీంతో బాలికకు చట్టబద్ధ వివాహ వయస్సు రాలేదని నిర్ధారించి వెంటనే పెళ్లిని నిలిపివేశారు. అధికారుల చర్యలకు బాలిక బంధువులు అడ్డుపడటంతో గ్రామం లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం ఇచ్చిందని అనుమానిస్తూ అంగన్వాడి టీచర్పై దౌర్జన్యానికి యత్నించడం కలకలం రేపింది. అయితే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.అనంతరం బాలికను భద్రత నిమిత్తం బాలల సంక్షేమ కమిటీ (సిడబ్ల్యుసి) ఎదుట హాజరు పరిచేందుకు సిరిసిల్లకు తరలించారు. తల్లిదండ్రులకు కఠినంగా హెచ్చరికలు జారీ చేసిన అధికారులు, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.బాల్యవివాహం అంటే బాలిక భవిష్యత్తుతో ఆటలాడటమేనని, అలాంటి ఘటనలపై వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలని అధికారులు గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

# త్రాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి..

- క్షేత్రస్థాయిలో. పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి..
- నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్యల పరిష్కరించాలి.
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్








**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 25):** వేసవికాలంలో త్రాగునీటి కొరత, సమస్యలు తలెత్తకుండా, ముందస్తు చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజు ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు. మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు.

మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా? ఇంకా పనులు పెండింగ్లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని , ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 25:**అశ్వాపురం మండలం మారెళ్ళపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించడంలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. అలాగే సర్పంచ్లు యేనిక ఉషారాణి, తెల్లం నాగమణి, మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్యతో పాటు నాయకులు మాదినేని రాంబాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు, తూము వీరరాఘవులు, బరాజు సంపత్ కుమార్, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, ఎం.డి. శర్ఫుద్దిన్,యేనిక రవి, సోడే వెంకటేశ్వర్లు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, రావులపల్లి వెంకటనర్సయ్య, నూకల సంపత్, గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కోలా శశికాంత్ తదితరులు హాజరయ్యారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు

**● ప్రభుత్వ విప్ విజయరామణారావు**

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 25**గత పాలకుల పాపమే పట్టణానికి శాపంగా మారింది కోట్లాది రూపాయలతో మున్సిపల్ అభివృద్ధి చేపడతాంసుల్తానాబాద్, ప్రజా పాలనలో అభివృద్ధిని వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని, గత పాలకుల నిర్లక్ష్యం వల్లే పట్టణం వెనుకబాటుకు గురైందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమీరిశెట్టి శ్రావణి రాకేష్ మరియు స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తదుపరి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో కోట్లాది రూపాయలతో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. 12వ వార్డులో గతంలో రూ.60 లక్షల పనులు చేపట్టగా, ప్రస్తుతం రూ.98 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు



చేస్తోందని పేర్కొన్నారు. రూ.500కే గ్యాస్, జీరో కరెంట్ బిల్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి పథకాల ద్వారా పేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. త్వరలో భీమా పథకాన్ని కూడా ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూ.2 లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని, పలువురు మహిళలు ఈ రుణాలతో వ్యాపారాలు ప్రారంభించి ఎదుగుతున్నారని చెప్పారు. సాధారణ మరణం



పొందిన కుటుంబాలకు రూ.2 లక్షలు, ప్రమాద మరణాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్లే మున్సిపాలిటీ వెనుకబడిందని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం తక్కువ కాలంలోనే గతంలో చేయని పనులను పూర్తి చేస్తోందని, సుల్తానాబాద్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పలు వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 25** గరిడేపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల సూపరింటెంట్ మల్లికార్జున్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ ఇంకా మండలంలో రామచంద్రపురం లచ్చ తండా కొత్తగూడెం తాళ్ల మల్కాపురం గ్రామాల్లో ఆరు నెలల వేతనాలు పెండింగు ఉన్నాయని అన్నారు వెంటనే ఈ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు ప్రధాన కార్యదర్శి అమరవరపు శ్రవణ్ కుమార్ ఉపాధ్యక్షులు మచ్చ వీరస్వామి రామారావు వెంకన్న వెంకటేశ్వర్లు నరసయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కోర్టులో కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాం...

**● ఖైదీలకు న్యాయ సహాయం బెయిల్ మంజూరు అంశాలపై చర్చ.**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25:**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు జిల్లా కోర్టు ఆవరణలో వివిధ క్రిమినల్ కేసులలో ఉన్న ఖైదీలకు సంబందించిన కేసుల పెండింగ్ , జైలులో ఎంత కాలం నుండి ఉన్నారనే అంశంపై , వారికి న్యాయ సహాయం అందె విషయంపై , బెయిల్ మంజూరు అంశాలపై జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా , ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ , అదనపు జిల్లా కలెక్టర్ ఎ. భాస్కర్ రావు , అదనపు ఎస్.పి లక్ష్మినారాయణ , భువనగిరి సబ్ జైలు సూపరింటెండెంట్ నెహ్రూ , డి.ఎస్.పి లు రవీందర్ , పి. శ్రీనివాస్ నాయుడు , యం. మధుసూదన్ రెడ్డి , సిసిఆర్ బి సి.ఐ లు పాల్గొన్నడం జరిగింది.

# సిఎం మంత్రుల చిత్రపటాలకు ఆర్టీసీ కార్మికులతో కలిసి విప్ పాలాభిషేకం...

- బస్సును నడిపి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటుంది.
- ఆర్టీసీ బస్సును స్వయంగా నడుపుతూన్న ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ ఆర్టీసీ డిపోలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శనివారం రోజు ఆర్టీసీ కార్మికులతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్సును స్వయంగా నడుపుతూ ఆర్టీసీ కార్మికులకు అండగా నిలిచారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులకు మజ్జికాను పంపిణీ చేసి ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులతో మాట్లాడి ఇప్పటితో బస్సులు ప్రారంభమవు తున్నాయని, ఉచితంగా మీ గమ్యాలకు చేరుకునే అవకాశం ఉంటుందని ప్రయాణికులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులుగా సాగుతున్న ఆర్టీసీ సమ్మె డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు జరిపిన చర్చలు సఫలం కావడం చాలా సంతోష మన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో 50 రోజులపాటు ఆర్టీసీ కార్మికుల సమ్మె చేసిన పట్టించుకోకుండా ఆర్టీసీని పూర్తిస్థాయిలో నష్టంలోకి తీసుకువెళ్లారని , అదే ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పాలనలో మూడు రోజుల్లో చర్చలు జరిపి సఫలం చేయడం చాలా సంతోషమన్నారు. ఈ చర్చల సఫలం వల్ల కార్మికులు సమ్మె విరమచడం వల్ల సీఎం , డిప్యూటీ సీఎం , రవాణా శాఖ మంత్రికి ఆర్టీసీ కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 11 శాతం ఫిట్ మెంట్ ఆమోదం వల్ల కార్మికుల దీర్ఘకాల డిమాండ్ నేరవేర్చినట్లే అని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు బస్సులు చర్చల సఫలం అనంతరం రోడ్డెక్కడం అభినంద నీయమన్నారు. కార్మికుల 31 డిమాండ్ల పరిష్కారం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. సమ్మెలో మరణించిన శంకర్ గౌడ్ కు నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రకటించిన ఆర్థిక సహాయం , ఇందిరమ్మ ఇల్లు , ఉద్యోగం ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శం అన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత వేతనాల వంటి అంశాలను ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. కార్మికుల





సంక్షేమం కోసం అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసు కుంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలకుండా అందరూ కలిసి పని చేయాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి బలమైన రహదారులే పునాది:చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**● గుడ్డి మార్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ చంద్రశేఖర్**

**● పోతగల్ స ర్పంచ్ పా మేన నర్సింలు**







**షాబాద్, //ఏప్రిల్ 25( ప్రజావాణి)**

షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామం నుండి మాచనపల్లి గ్రామం వరకు 5 కోట్ల నిధులతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారుల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ రహదారి వలన చుట్టూ ప్రక్కల 5 గ్రామాలకు రహదారి సమస్య తీరిందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అని అన్నారు. ఈ బిటి రోడ్డు నిర్మాణంతో పోతుగల్ -- మాచనపల్లి గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ పామేన నర్సింలు, ఉప సర్పంచ్, నేరెట్ల సావిత్రి,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులుఅధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిజిహెచ్ లో ప్రపంచ మలేరియా అవగాహన సమావేశం...

**● పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కరరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25:**ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిజిహెచ్ ఆసుపత్రి భువనగిరిలో అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు నని ఆయన సూచించారు. నివాస ప్రాంతాల్లో పాత టైర్లు , కూలర్లు , తాగి పడ్డేసిన కొబ్బరి బోండాలు నిల్వ నీరు దోమలకు ఆవాసంగా మారకుండా చూడాలన్నారు. ఆరోగ్యశాఖ



ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం నిర్వహించే "ఫ్రై డే..డ్రై డే" కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్ మాట్లాడుతూ దోమ కాటు చిన్న నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ప్రపంచాన్ని జయించిన విశ్వ విజేత అలెగ్జాండర్ దోమ కాటుకు గురై మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. దోమలు పుట్టకుండా , కుట్టకుండా తగు



జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ పాండు నాయక్ , ఆర్ ఎం ఓ డాక్టర్ కిరణ్ కుమార్ , ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు ఎన్ వంశీకృష్ణ , రామకృష్ణ , వీణ , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్య లక్ష్మి , వైద్య అధికారిని డాక్టర్ నిరోషా , సబ్ యూనిట్ అధికారులు , నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించండి.

**● ఏ ఈ కి వినతిపత్రం అందించిన వీరారెడ్డిపల్లి గ్రామస్తు లు.**



**రాయపోల్ ఎప్రిల్ 25. ( ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు కుప్పలు తిప్పలు ఉన్నాయని వీటిని పరిష్కరించాలని గతంలో పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదని గ్రామ సర్పంచ్ రొయ్యల సుగుణ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్ రావుకు మంది పత్రం సమర్పించి తక్షణమే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. గ్రామంలో కాలం చెల్లిని విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని. పలువురు ఇండ్లపై కరెంటు వైర్లు ఉండడంతో ప్రమాదకరంగా ఉన్నాయని. వ్యవసాయ బోర్ బావుల వద్ద వైరు కిందికి వీరాడుతున్నాయని దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం ఫలితంగా ఈ దుస్థితి నెలకొందని. పరిస్థితి ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై మండల విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ వీరారెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామ సర్పంచ్. గ్రామస్తులు వినతిపత్రం అందించాలని. ఆ దిశగా గ్రామంలో నిండుకున్న విద్యుత్ సమస్యలు వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# స్వీయ గణనలో ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలి...

- మే 11 నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన.
- ఒక ప్రకటనలోతెలిపిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25:** జనగణన-2027లో భాగంగా స్వీయ గణనలో , ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్వయం గణన పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలోతెలిపారు. జన గణనను రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని , మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన , రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన , స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగు తుందని , ఇందు కొరకు ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు , ప్రభుత్వ ఉద్యోగులు , ప్రముఖ వ్యక్తులు , గణన అధికారులు , యువత , స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని ,



జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలా లు, గ్రామ పంచాయతీలు,మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపాలిట ీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు , మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్య చరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని , ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://sc.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని , జనగణలో భాగంగా అధి కారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవ చ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయం లో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. దినపత్రికలు , లోకల్ కేబుల్ చానళ్లు , వాట్సాప్ గ్రూపులు , సోషల్ మీడియా ,కార్యాలయాలను ప్రదర్శన ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు.. ప్రమాదాలకు కారణం కావద్దు.

- రోడ్ల పై ధాన్యం అరబెట్టి ప్రమాదలకు కారణమైతే చర్యలు తప్పవు.
- ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండల రైతులకు పోలీసుల విజ్ఞప్తి.




**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి** రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైన వారి పట్ల చట్టపరమైన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల రైతు సోదరులకు పోలీసులు ముఖ్య సూచనలు జారీ చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని రహదారులపై ఆరబెట్టడం వల్ల రాత్రి సమయాల్లో వాహనదారులు గుర్తించలేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, అత్యవసర సేవల వాహనాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అందువల్ల రైతులు ఎవరూ రహదారులపై ధాన్యం ఆరబెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఖాళీ ప్రదేశాలు, యార్డులు లేదా స్వంత స్థలాల్లోనే ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా వ్యవహరిస్తే సంబంధిత యజమానులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్ హెచ్చరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని రైతులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# దేశ జనాభా గణన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల నమూనా సర్వే



**చిలుకూరు ఏప్రిల్ 25(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో 2027 సంవత్సర 16వ దేశ జనాభా గణాల్లో భాగంగా జడ్పీ స్కూల్ లో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం భాగంగా ఉపాధ్యాయులు ఐదు బృందాలుగా విడిపోయి నమూనా సర్వేను చిలుకూరు బస్టాండ్ సెంటర్లో గల పలు భవనాలలో సర్వే చేయడం జరిగిందిఈనెల 26వ తేదీ నుండి సొంతంగా ఇంటి యజమాని నమోదును సెన్సస్ యాప్ లో నమోదు చేసుకొవచ్చని జనాభా నమోదు రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశలో మే నెల 10వ తారీఖు నుండి జూన్ 9వ తారీకు రెండవసారి 2027 ఫిబ్రవరి నెలలో జరుగుతుందనీ మండల ప్రజలందరూ సహకరించాలని మండల రెవెన్యూ ఆఫీసర్ ధ్రువకుమార్,మండల ఏఎస్ఓ ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ట్రైనర్స్ చందా శ్రీనివాసరావు, ఓరుగంటి నాగేశ్వరరావు, మండలంలోని ఉపాధ్యాయ మిత్రులు గుండు ఆదినారాయణ,కొండ ధనమూర్తి,సురగాని లింగయ్య యలగొండ శ్రీనివాసరావు, రామ నర్సయ్య,రామ్మూర్తి పుల్లారావు, పవన్ రామారావు గండు లక్షయ్య ,సూక్య ,శ్రీనివాస్ రెడ్డి,బ్రహ్మారెడ్డి,శ్రీహరి,కరుణాకర్ ,వెంకన్న ,వీరస్వామి,నరసింహారెడ్డి,శ్యామ్. శ్రీ పాల్ రెడ్డి. వీరన్న,గడ్డంకృష్ణారెడ్డి,ప్రసాద్ ,బచ్చయ, రామకృష్ణ, అరుణ ,.సుజాత,జ్యోతి,స్వాతి,వెలగొండ విజయకుమారి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు.

- సర్పంచ్ గోప్ సంతోష్.



**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో ఈరోజు వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ తెలిపారు ఎస్ హెచ్ జి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ప్రజా ప్రభుత్వం రైతుల బాబు కోసం కృషి చేస్తుందని వరి దా న్యాన్ని తూకం వేసిన వెంటనే మిల్లుకు తరలించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం వాళ్లు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆర్ సరోజ.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 25** గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గరిడేపల్లి ఎంపీడీవో ఆర్ సరోజ మరియు ఏపీవో ఆర్ సురేష్ పాల్గొని ఉపాధి హామీ పనులను పరిశీలించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశంలో కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలియజేశారు అలాగే వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచి మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు పనులను కల్పించవలసిందిగా తెలియజేయడమైనది ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు మరియు పంచాయతీ సెక్రెటరీ రాము ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# కాచనపల్లి క్రీడా పాఠశాలలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ప్రారంభం



**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఏప్రిల్ 25 :**ఆళ్లపల్లి మండలం కాచన పల్లి క్రీడా పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐటిడిఏ భద్రాచలం నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ కాచనపల్లి క్రీడా పాఠశాలలో శనివారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ఏటిడిఓ ఇల్లందు, సర్పంచ్ జరుపుల కిషన్, హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఏసీఎంవో ఎల్.రాములు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ బండ రాంబాబు పాల్గొన్నారు. ఈ శిబిరం ఏప్రిల్ 25 నుంచి మే 9 వరకు 15 రోజుల పాటు కొనసాగనుంది. మొత్తం 80 మంది విద్యార్థులు ఆర్చరీ, అథ్లెటిక్స్, చెస్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, కుస్తీ వంటి క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నిర్వాహకులు సూచించారు.

# నిరుద్యోగులకు బిగ్ షాక్...

- ఆ డిగ్రీలు ఇక చెల్లవు..
- హైకోర్టు సంచలన తీర్పు..



**హైదరాబాద్/మన ప్రజావాణి (ఏప్రిల్ 25):** దూరవిద్యా విధానంలో డిగ్రీలు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. ఇతర రాష్ట్రాలకు చెందిన విశ్వవిద్యాలయాలు తమ రాష్ట్ర సరిహద్దులు దాటి నిర్వహిస్తున్న స్టడీ సెంటర్ల ద్వారా పొందే డిగ్రీలు ప్రభుత్వ ఉద్యోగాలకు పనికిరావని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022లో విడుదల చేసిన లైబ్రేరియన్ పోస్టుల నోటిఫికేషన్ ఈ వివాదానికి మూలమైంది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న కొందరు అభ్యర్థులు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ ఇన్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేశారు. అయితే వీరు ఈ డిగ్రీని ఏపీలో కాకుండా తెలంగాణలో ఉన్న ఆ వర్సిటీ స్టడీ సెంటర్ల ద్వారా దూరవిద్యా విధానంలో పొందారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో వీరి డిగ్రీలు చెల్లవని టీజీపీఎస్సీ తిరస్కరించడంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో ఇదే తరహా డిగ్రీలతో కొందరికి ఉద్యోగాలు వచ్చాయని వారు వాదించారు.

హైకోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక రాష్ట్ర చట్టం కింద ఏర్పడిన విశ్వవిద్యాలయం తన కార్యకలాపాలను ఆ రాష్ట్ర సరిహద్దులకే పరిమితం చేయాలి. ఇతర రాష్ట్రాల్లో స్టడీ సెంటర్లు పెట్టి డిగ్రీలు ఇవ్వడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. 2013లో యూజీసీ జారీ చేసిన పబ్లిక్ నోటీసు ప్రకారం. ఏ వర్సిటీ కూడా తన ప్రాదేశిక అధికార పరిధిని దాటి వెళ్లకూడదు. తెలంగాణలో ఏపీ వర్సిటీ సెంటర్లు నిర్వహించడం చట్టవిరుద్ధమని కోర్టు తెలిపింది. 2017 నియామకాల్లో ఇలాంటి డిగ్రీలను అంగీకరించారు కదా అని అభ్యర్థులు చేసిన వాదనను కోర్టు తోసిపుచ్చింది. "గతంలో జరిగిన అవకతవకలు లేదా, తప్పులను, కొత్త తప్పులకు సమర్థనగా వాడలేము" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనలు స్టడీ సెంటర్ల నిర్వహణకు అనుమతిస్తాయన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది.

ఎవరిపై ప్రభావం చూపుతుంది..?

ఈ తీర్పు కేవలం లైబ్రేరియన్ పోస్టులకే పరిమితం కాకుండా రాబోయే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలో ఉంటూ పక్క రాష్ట్రాల వర్సిటీల (ఉదాహరణకు ఆచార్య నాగార్జున, అన్నామలై, మదురై కామరాజ్ వంటివి) స్టడీ సెంటర్ల ద్వారా డిగ్రీలు పొందిన వారు ఇప్పుడు ఆందోళనలో ఉన్నారు. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుతో 71 లైబ్రేరియన్ పోస్టుల భర్తీ ప్రక్రియను చట్టబద్ధంగా కొనసాగించడానికి టీజీపీఎస్సీకి మార్గం సుగమమైంది.

# శ్రీశైలం దేవస్థానంలోని స్థానిక సత్రాల వారితో సమావేశం

- క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు సత్రాల నిర్వాహకులు ఇతోధిక సేవలు అందించాలి
- వేసవి తీవ్రత కారణంగా అన్ని సత్రాలవారు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి
- సత్ర ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి
- శుచీశుభ్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 25( ప్రజావాణి ):**ప్రభుత్వం శ్రీశైలమహాక్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఉందని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు. ఇందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దేవస్థానం దశలవారిగా కల్పించడం జరుగుతోందన్నారు. స్థానిక సత్రాల వారందరు కూడా క్షేత్రాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ రోజు ( 25.04.2026) పరిపాలనా భవనంలోని సమావేశమందిరంలో స్థానిక సత్రాల వారితో కార్యనిర్వహణాధికారివారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అన్ని సత్రాలవారు కూడా సేవా దృక్పథంతో భక్తులకు సేవలను అందించాలన్నారు. అన్నీ సత్రాలకు కూడా దేవస్థానం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ వేసవి తీవ్రత కారణంగా అన్నీ సత్రాల వారు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ చలివేంద్రాలలో మంచినీటితో పాటు మజ్జిగను కూడా ఉచితంగా భక్తులకు అందించాలన్నారు. ప్రతీ సత్రం వారు కూడా శుచీశుభ్రతలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సత్ర ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సత్రాలు అన్నదానం కోసం ఆయా వంటకాలు వండేటప్పుడు, అన్నదానం చేసినప్పుడు కూడా శుచీశుభ్రత ఉండేవిధంగా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటకాలలో తాజా కూరగాయలను వాడాలన్నారు. ఈ విషయమై సత్ర యజమాన్యాల వారు వారి సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీశైలక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సత్రాలవారు కూడా సహకరించాలన్నారు. ఈ విషయమై సత్రాలలో వసతి పొందే భక్తులకు ఆయా సిబ్బంది తగు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ శ్రీశైలం పట్ల దేవస్థానం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. ఈ విషయమై సత్రాల వారు కూడా తగు శ్రద్ధ కనబర్చాలన్నారు. అన్ని సత్రాలలో కూడా తగినంత మేరకు చెత్తకుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు సత్రప్రాంగణాన్ని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలన్నారు. అదేవిధంగా తడిచెత్తను, పొడిచెత్తను వేరువేరుగా ఉంచాలన్నారు. చెత్త సేకరణకై దేవస్థానం పారిశుద్ధ్య విభాగం వారు వచ్చినప్పుడు చెత్తను కూడా వేరు వేరుగా అనగా తడిచెత్త, పొడిచెత్తలుగా అందించాలన్నారు. అవకాశం మేరకు సత్రాలలో కూడా ఆధ్యాత్మిక ప్రవచనాలు, పారాయణలు, భజనలు, సత్సంగాలు మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సత్రాలలో కూడా "ఓం నమ:శివాయ -- శ్రీ మాత్రే నమ: " నామ స్మరణ రికార్డింగును కూడా నిరంతరం ప్రసారం చేస్తుండాలన్నారు. దేవదాయచట్టం 30 / 1987 అనుసరించి దేవస్థానం పరిధిలో క్షేత్రపరిధికి భంగం కలిగించే ఏ విధమైన కార్యక్రమాలు కూడా చేపట్టరాదన్నారు. కావున అన్నీ సత్రాల వారు మరియు ఇతర సంస్థల వారు సత్రాలలో ఎటువంటి నిషేధిత కార్యక్రమాలను అనుమతించకూడదన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. శ్రీనివాసరెడ్డి, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, రెవెన్యూ విభాగపు పర్యవేక్షకులు యం. శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్తిదా కోర్టు ఆవరణలో చట్టలపై అవగాహన సదస్సు...

- హాజరైన ఇతర కోర్టుల న్యాయమూర్తులు.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25:**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా కోర్టు ఆవరణలో బాల్య వివాహాలు , వరకట్న నిషేధం , పోక్సో చట్టం , బాధితులకు అందచేస్తున్న నష్ట పరిహారం , సంబంధిత శాఖల సమన్వయం , న్యాయ సహాయం మొదలగు అంశాల పై అవగాహన సమీక్ష సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ వరకట్న దురాచారాన్ని రూపు మాపటానికి సుప్రీం కోర్టు తగిన సూచనలు చేశారని , ఈ సూచనల ప్రకారం వరకట్న నిషేధం పై అన్ని వర్గాల వారికి న్యాయ విజ్ఞాన సదస్సులు , కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు , ఫీల్డు స్థాయిలో ఉన్నవారికి తగిన శిక్షణలు ఇవ్వాలని ముఖ్యంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ బాల్య వివాహ నిషేధానికై అవగాహన , మద్దతు , సహాయం , చర్యలు అంశాలతో జాతీయ పథకాన్ని రూపొందించిందని ఈ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేయటానికి చైల్డ్ లైన్ , విద్యాశాఖ , వైద్య ఆరోగ్య శాఖ , సంక్షేమ శాఖ , పోలీసు శాఖలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు సహకరిస్తూ బాల్య వివాహ నిషేధన్ని కఠినంగా అమలు చేయటానికి ప్రభావవంత మైన కార్యాక్రమాలు చేయాలని తెలిపి , పోక్సో కేసుల పరిష్కారానికి , బాధితుల రక్షణ , పునరా వాసం , నష్ట పరిహారం అందచేయట అంశాలపై పోలీసులు , సంక్షేమ శాఖలు , చైల్డ్ లైన్ సమన్వయంతో చట్టం అమలుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఇంచార్జి కార్యదర్శి యం. ఉషశ్రీ , జువెనైల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి జి. స్వాతిలు మహిళలపై , పిల్లలపై జరుగు హింసను ధైర్యంగా ఎదుర్కొనటానికి వారికి ఇవ్వాల్సిన చైతన్యం , అవగాహన , తీసుకోవాల్సిన చర్యలు , సంబంధిత చట్టాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సి.డబ్ల్యూ.సి చైర్మన్ జయశ్రీ , సభ్యులు రుద్రమ దేవి , శివరాజు , మల్లేష్, జిల్లా డిప్యూటీ సూపరింటెండెంట్ పోలీసు అధికారులు రవీందర్ , శ్రీనివాస్ నాయుడు , పి.మధుసూదన్ రెడ్డి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. కేశవ రెడ్డి , జిల్లా బాలల సంక్షేమ అధికారిని అనంత లక్ష్మి , సఖి కేంద్రం సెంట్రల్ అడ్మిన్ వినీల , సార్ప్ ఎన్ జి ఓ డా. ప్రమీల , న్యాయ సహాయ న్యాయవాదులు, భువనగిరి సిడిపిఓ శైలజ , ప్యానల్ లాయర్లు , మహిళా సాధికారత శాఖ జిల్లా సమన్వయకర్త హర్ష , పారా లీగల్ వాలంటీర్లు సదస్సులో పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో మెడికల్ షాపులు సిండికేట్

- మెడికల్ షాపులు సంఘము తన దైన వారికి అండగా. ఉంది.
- అక్రమాలు చేస్తున్నవారిపై డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు మౌనం గా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి..
- డాక్టర్ సీటీ లేకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారు ..
- స్టీరియాడ్ లాంటి మందులు కూడా ఇక్కడ అమ్మేస్తున్నారు






**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్న రోగులకు సరైన వైద్యము అందించేందుకు వీలుగా మందులు షాపులు దేవుళ్ళు మాదిరిగా ఉండాల్సిన మెడికల్ షాపుల్లో యాజమానులు అక్రం వ్యాపారము చేసే అవకాశం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. పలాస జంట పట్టణాల్లో బ్రాందీ షాపులు మాదిరిగా ఇక్కడ మందులు షాపులు కూడా సిండికేట్ గా మారి పోయాయి. దీంతో ఇక్కడ మందులు షాపుల్లో బిల్లులు కూడా మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. డాక్టర్ సీటీ లేకుండా స్టెరాయిడ్, వయాగ్రా లాంటి మందులు ఇక్కడ బహిరంగంగా అమ్మకాలు చేస్తున్న చర్యలు లేకుండా పోయింది.




పలాస మెడికల్ షాపులపై నియంత్రణ కొరవడింది. పేదల అవసరాలను ఆసరాగా చేసుకుని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇచ్చి అడ్డగోలుగా మందులు ఇచ్చేస్తున్నారు. అంతేకాకుండా పలాస జంట పట్టణాల్లో నీ మెడికల్ షాపుల్లో యథేచ్ఛగా నకిలీ మందుల దందా సాగుతోందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. హోల్‌సెల్ డ్రగ్ వ్యాపారులు.. మెడికల్ దుకాణాల నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు తిలోదకాలిస్తూ తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వైద్యుడి చీటి(ప్రిస్క్రిప్షన్) లేకుండానే మందులు విక్రయిస్తున్నారు. మెడికల్ దుకాణాలపై ఔషధనియంత్రణ విభాగం అధికారుల నిఘా పూర్తిగా కొరవడడంతో వారు ఆడిందే ఆటా.. పాడిందే పాటగా మారింది. మంత్లీ మమ్ముళ్లు తీసుకొని ఇక్కడ మెడికల్ షాపులపై అధికారులు జోక్యం చేసుకొని నిజాలు వెలుగులోకి తేవాలని వినియాయగ దారులు పేర్కొంటున్నారు..

# హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

**రాయికల్; ఏప్రిల్ 25 (ప్రజావాణి):**హిందూ సమ్మేళన సమితి రాయికల్ పట్టణ శాఖ 6వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం కౌన్సిలర్ వేముల మౌనిక-రాము,సమ్మేళన సమితి రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎనగందుల రమేష్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ ఈ నెల28 మంగళవారం సాయంత్రం సాయంత్రం 5.30 గంటల నుండి జరుగుతున్న ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమం జరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ప్రతీ మహిళామూర్తి మంగళహారతులతో రావాలని మంగళహారతులతో వచ్చిన వారికి శ్రీగోమాతా ప్రతిమలు అందజేసి వేదపండితుల చేత గోపూజ చేయించడం జరుగుతుందని,భజన, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం వుంటుందని ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూతప్రేత పిశాచాలు,నరదిష్టీ



తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు.

ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ రాధామనోహర్ దాస్ స్వామిజీ అనుగ్రహ భాషణం ఉంటుందని, అలాగే ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణ రెడ్డి, మహిళావక్త బౌద్ధిక్ వుంటుందని అన్నారు. మంగళవారం అందరు తమ తమ ఇండ్లలో అలుకుచల్లుకుని ఇంటిల్లిపాదు అందరు రావాలని అన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పట్టణంలోని మహిళా మూర్తులు అందరు మంగళహారతులతో రావాలని, మండలంలో గల శ్రీహనుమాన్ భక్తులు వచ్చి సామూహిక చాలీసా పారాయణంలో పాల్గొనాలని,వచ్చిన భక్తులకు భోజన వ్యవస్థ కలదని వేలాదిగా తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల లక్ష్మీకాంతం,సామల్ల సతీష్,వేల్పుల స్వామి యాదవ్,రాజేశం,మహేష్, నరేష్,అశోక్, లక్ష్మీనారాయణ,అరుణ, శంకరమ్మ,మౌనిక, అన్నపూర్ణ,లహరి, అనూజ, రచన,రమ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత ఐక్య రైతు సంఘం (Aiuks ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశం




**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 25 (ప్రజావాణి)** ఏప్రిల్ 25న, జంగారెడ్డిగూడెం కోర్టు సమీపంలో వేల్పుల అర్ల ప్ప అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చ ల రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, 2026 మే 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో వేలాది మంది రైతులతో.వందలాది మంది అరుణోదయ కళాకారులతో ప్రదర్శన..బహిరంగ సభ జరుగు తుందని, బహిరంగ సభను జయప్రదం చేయాలని,12, 13 తేదీలలో మహాసభలకు తెలంగాణ.. ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశం నలుమూలల నుండి 16 రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులు సభలలో పాల్గొంటారని,ఈ సభలలో వ్యవసాయ మేధావులు, మాజీ మంత్రి,రైతు సంఘం నాయకులు వడ్డే శోభనాధీశ్వరరావు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాకూర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ సహాయ కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ శాసనసభ్యులు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పొలిట్ బ్యూరో సభ్యులు కేజీ రామచందర్, కే రమ, జాతీయ, రాష్ట్రరైతు సంఘం నాయకులు పాల్గొంటారని ,..రైతాంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై, ఆదాని.. అంబానీలకు వ్యవసాయ మార్కెట్లను అప్పగించే విధానాన్ని వ్యతిరేకించాలని, ఆరుగాలం కష్టపడిపంటలు పండిస్తున్న రైతులకు మద్దతు ధరలు గ్యారంటీ చట్టాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్య వైఖరితో ఉన్నాయని, భారతదేశం..అమెరికాతో 0% వడ్డీతో వాణిజ్య ఒప్పందం వలన 145 కోట్ల భారత ప్రజల లక్షల కోట్ల రూపాయల నష్టం జరుగుతుందని,అమెరికా వ్యవసాయ రంగానికి అనుకూలంగా వాణిజ్య ఒప్పందం ఉందని అన్నారు.వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు.దేశంలో రై

# సీతారామాంజనేయ దేవాలయ నిర్మాణానికి భక్తుల అండ పైడ వనిత శ్రీనివాస్ దంపతుల నుండి గంట విరాళం

**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డి పల్లె గ్రామం లో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందిదేవాలయ నిర్మాణాన్ని శీఘ్రంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో గ్రామ ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారుఈ క్రమంలో పైడ వనిత శ్రీనివాస్ దంపతులు తమ భక్తిని చాటుతూ ముఖ్యమైన విరాళాన్ని అందజేశారుమాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి రూ.6,000 విలువ గల గంటను అందజేసి దేవాలయ నిర్మాణంలో తమ భాగస్వామ్యాన్ని తెలియజేశారుదేవాలయాల్లో గంటకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఎంతో గొప్పది భక్తులు దేవాలయంలోకి ప్రవేశించే సమయంలో గంట మోగించడం ద్వారా ఆ ప్రాంతం పవిత్రతను పొందుతుందని మనసు ఏకాగ్రతతో దేవుడి సేవలో నిమగ్నమవుతుందని పెద్దలు చెబుతారు అలాంటి పవిత్ర భావనతోఈగంటనుఅందజేయడం విశేషంఈ సందర్భంగా పైడ వనిత శ్రీనివాస్ దంపతులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం అనేది కేవలం ఒక భవనం



నిర్మాణం మాత్రమే కాకుండా గ్రామ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచే పవిత్ర స్థలం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే ఈ మహత్తర కార్యం త్వరగా పూర్తవుతుందని పేర్కొన్నారు గ్రామంలో ఐక్యత భక్తి, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు అన్నారుమాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి ప్రజలు చూపిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారుచిన్న చిన్న విరాళాలే పెద్ద పనులను సాకారం చేస్తాయని ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి అనుగుణంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేవాలయం పూర్తయిన తరువాత గ్రామానికి ఆధ్యాత్మికంగా సాంస్కృతికంగా ఒక కొత్త వెలుగు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్లెర్ల కిరణ్ పల్లెర్ల కరుణాకర్ గంధం సారయ్య గంధం బాలస్వామి పల్లెర్ల లలిత గంధం మంగమ్మ, కర్రె లక్ష్మి తదితరులు ఈ దంపతుల సేవాభావాన్ని కొనియాడారు గ్రామంలోని మరికొందరు భక్తులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారుదేవాలయ నిర్మాణం పూర్తయిన తరువాత గ్రామ ప్రజలకు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులకు కూడా ఈ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా మారే అవకాశముందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సహకరించి ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# ఈనెల 29న మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం

**మంథని. మన ప్రజావాణి.** మంతని విరాట్ హిందూ సమ్మేళనాన్ని ఈనెల 29న మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి తెలిపింది గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అనే నినాదం తో పవిత్ర గోదావరి తీరాన మంతని పట్టణంలో శక్తివంతమైన హిందూ గర్జన చేయనున్నారు ఈ సమ్మేళనానికి హిందూ బాంధవులందరూ తరలివచ్చి హిందూ సంకటితశక్తిని గోదావరి తెలంగాణ సాక్షిగా దర్శిద్దామని పిలుపునిచ్చారు నది తీరా హిందూ బంధువులారా ధర్మ రక్షణగా ఏకం కావడానికి ఇదే మంచి సమయమని హిందూ సమ్మేళన సమితి తెలిపింది

# వేసిన పామాయిల్ పంటకు విద్యుత్ అధికారుల నోటీసులు రైతు ఆందోళన

- వ్యవసాయ అధికారుల సూచనతోతనుగుల గ్రామంలో రైతుకు లక్షల నష్టం

**జమ్మికుంట ఏప్రిల్ 25( ప్రజావాణి):**జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో వ్యవసాయ, విద్యుత్ శాఖల సమన్వయ లోపంతో ఓ రైతు లక్షల విలువైన పంటను కోల్పోయే పరిస్థితి నెలకొందిగ్రామానికి చెందిన రైతు చింతల శ్రీనివాస్ తనకు చెందిన సర్వేనెంబర్ 272/ ఏ /1, 278/ బి 279/ బి / ఏ లలోని 3 ఎకరాల 38 గుంటల భూమిలో గతంలో వరి పంట సాగు చేసేవారు. అప్పుడు ఏటా సుమారు 5 నుంచి 6 లక్షల రూపాయల ఆదాయం వచ్చేదని ఆయన తెలిపారుఈ క్రమంలో వ్యవసాయ అధికారులు గ్రామంలో రైతులను పామాయిల్ సాగు వైపు ప్రోత్సహిస్తూమంచి లాభాలు వస్తాయని చెప్పడంతో శ్రీనివాస్ వారి సహకారంతో మూడేళ్ల క్రితం పామాయిల్ పంటను సాగు చేశారు. పంట వేసే సమయంలో వ్యవసాయ అధికారులు హైటెన్షన్ వైర్లను చూసినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని భరోసా ఇవ్వడంతోనే పంట సాగు చేసినట్లురైతు వాపోతున్నాడు



మూడేళ్ల తర్వాత పంట చేతికి వచ్చే సమయంలో పామాయిల్ తోట మీదుగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయంటూ విద్యుత్ అధికారులు పంటను తొలగించాలని నోటీసులు జారీ చేశారు. దీంతో రైతు శ్రీనివాస్ తీవ్ర ఆందోళనకు గురయ్యాడుపంట తొలగిస్తే మూడేళ్లుగా పెట్టిన పెట్టుబడిశ్రమ మొత్తం వృధా అవుతుందినష్టపరిహారం ఎవరు చెల్లిస్తారుఅని ఆయన ప్రశ్నిస్తున్నారువ్యవసాయ అధికారుల సలహాతో సాగు చేసిన పంటను ఇప్పుడు విద్యుత్ అధికారులు తొలగించాలని



ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయనఆవేదనవ్యక్తంచేశాడు పామాయిల్ పంట మూడేళ్ల తర్వాతే దిగుబడి ఇస్తుంది. ఇప్పుడు పంట తొలగిస్తే రైతుకు లక్షల్లో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందిఅధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో రైతు నష్టపోతున్నాడని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుఈ విషయంలో నష్టపరిహారం అందించాలని రైతుకు న్యాయం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# చేపలు పట్టే సమయంలో విష పురుగు కాటు -వ్యక్తి మృతి

**బెజ్జంకి,ఏప్రిల్25(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన తిప్పరవేణి రాజయ్య (50), తండ్రి తిప్పరవేణి మైసయ్య, కులం ముదిరాజ్, వృత్తి వ్యవసాయం,శనివారం ఉదయం గ్రామస్తులతో కలిసి పిల్లి వాగు చెక్‌డ్యాం వద్ద చేపలు పట్టడానికి వెళ్లారు.చేపలు పట్టే సమయంలో ఆయనను ఏదో విషపురుగు కుట్టినట్లు భావిస్తున్నారు. అనంతరం ఆయన నోటి నుండి నురుగు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే, అక్కడ విధుల్లో ఉన్న వైద్యుడు పరిశీలించగా అప్పటికే ఆయన మరణించినట్లు



నిర్ధారించారు.మృతుడి కుమారుడు తిప్పర వేణి పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా ప్రారంభమైన ఎల్లమ్మ తల్లి పండగ వేడుకలు



**రాయికల్ :ఏప్రిల్ 25 (ప్రజావాణి) :**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎల్లమ్మ తల్లి పండగ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని పురవీధుల గుండా గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి జోగి ఎత్తుట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఇటిక్యాల గ్రామ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని,మొదటి రోజు జోగు ఎత్తుట కార్యక్రమం నిర్వహించగా ఆదివారం పోచమ్మ తల్లి బోనాలు,మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# మల్కాపూర్ లో మహా వైభవంగా శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవం



**కొండాపూర్ ఏప్రిల్ 25 (ప్రజావాణి):**మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి వారి దివ్య ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పవిత్రమైన సతాకతీరంలో శతాబ్దాలుగా పూజలు అందుకుంటూ అనేక గురువర్యుల ఆశీస్సులు పొందిన ఈ ఆలయాన్ని వాస్తు, శాస్త్ర నియమాల ప్రకారం కృష్ణశిలతో అద్భుతంగా పునర్నిర్మించారు. ఈ నూతన ఆలయంలో పరమ పవిత్రమైన మనీమయ మరకత లింగాన్ని పరివార సమేతంగా





ప్రతిష్టించనున్నారు. ఈ మహోత్సవం స్వస్తిశ్రీ ప్రభావ నామ సంవత్సర వైశాఖ శుక్ల ఏకాదశి (ఏప్రిల్ 27, 2026 సోమవారం) నుండి వైశాఖ శుక్ల పౌర్ణమి (మే 1, 2026) వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరుగనుంది. ఈ కార్యక్రమా లను ప్రముఖ పౌరోహితులు శ్రీ ఎల్లప్రగడ రఘువీర శర్మ, శ్రీ ఎల్లప్రగడ మణికంఠ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా శ్రీ జ్యోతిర్వస్తు విద్యాపీఠం వైదిక పర్యవేక్షణలో పూజలు జరుగనున్నాయి. మహోత్సవాల్లో భాగంగా గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన, శివలింగ ప్రతిష్టాపన వంటి విశిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యాగశాలలో ఐదు రోజులపాటు చండీ హోమం, పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి తెలిపారు. పాత శివాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్థుల సహకారంతో ఈ నూతన ఆలయ నిర్మాణం చేపట్టామని, 1898 సంవత్సరంలో నిర్మించబడిన పురాతన ఆలయ చరిత్ర శిలాఫలకాల ద్వారా తెలియజేస్తోందని గ్రామ పెద్దలు వివరించారు. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన శిబిరం

- ముఖ్యఅతిథిగా కలెక్టర్ కుమార్ దీపక్
- ప్రశంసా పత్రాలు అందుకున్న ఉత్తమ సేవకులు



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 25:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ఊరు మందమర్రి గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులు డా.సుధాకర్ నాయక్, డా. ప్రసాద్ లతో కలిసి కలెక్టర్ గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు పొందిన అల్లాడి శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్, నాందేవ్, సత్తయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డాక్టర్ రజిత ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి, హకీమ్ ల్యాబ్ టెక్నీషియన్, రాజేశ్వరి ఏఎన్ ఎం, సిహెచ్. శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్ లు ఉన్నారు. వీరి సేవలకు ప్రశంసా పత్రాలను అందించి అభినందనలు తెలిపిన కలెక్టర్ కుమార్ దీపక్.

## ఈ నెల 27 న ప్రజావాణి రద్దు

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 25:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఈ నెల 27వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున 27వ తేదీన ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, మే 4 వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## బొంగోని రాజేందర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంకు హాజరైన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని వర్తక సంఘం పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే బొంగోని రాజేందర్ మృతి చెందగా వారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంకు హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ రాజేందర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారితో ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేస్తూ వారు ఎక్కడ ఉన్నా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజుచింతల శ్రీనివాస్.దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వెలువోలు చిట్టిబాబు నియామకం

● హర్షం వ్యక్తం చేసిన కోదాడ బిజెపి నాయకులు కార్యకర్తలు..

● బిజెపి పార్టీకి రుణపడి ఉంటా వెలువోలు చిట్టిబాబు..



**కోదాడ, ఏప్రిల్ 25/ ప్రజావాణి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కోదాడ బిజెపి సీనియర్ నాయకులు వెలువోలు చిట్టి బాబు ను నియమిస్తూ నియామక పత్రం బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు అందజేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ రెండోసారి నా నియామకానికి సహకారం అందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు అదేవిధంగా జిల్లా అధ్యక్షులు, కోదాడ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భారతీయ జనతా పార్టీ నమ్మకంతో నాకు అప్పగించిన పదవిని వమ్ము చేయకుండా రైతులకు ఏ సమస్య వచ్చినా సకాలంలో అందుబాటులో ఉండి బిజెపి పార్టీ తరపున పరిష్కరిస్తానని వారు తెలిపారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలకు పూర్తి సహకారం తోడ్పాటు అందిస్తానని తెలిపారు.

## ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాయికల్; ఏప్రిల్ 25 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల,తాట్లవాయి, ఆలియా నాయక్ తండా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నీరటి శ్రీనివాస్,ఆకుల మల్లేశం,లావుడ్య జ్యోతి, ఏపీఎం నరహరి,ఆర్ఐ పద్మయ్య, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జయంతిని ప్రభుత్వ వేడుకగా నిర్వహించడం హర్షనీయం...



**కోదాడ,ఏప్రిల్ 25/ ప్రజావాణి :** ఆర్యవైశ్య కుల దైవం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకను ప్రభుత్వ వేడుకగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు పేర్కొన్నారు. వాసవి జయంతిని ప్రభుత్వ వేడుకగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో శనివారం స్థానిక వాసవీభవన్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్య కుల దేవత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వేడుకగా గుర్తించడం రాష్ట్ర ప్రభుత్వం వైశ్య జాతికి ఇచ్చిన ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య సమాజం రేవంత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. అదేవిధంగా వైశ్య కార్పొరేషన్ కు అధిక నిధులను కేటాయించి రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గరినే శ్రీధర్, పందిరి సత్యనారాయణ, బోనాల సైదారావు, వంగవీటి లోకేష్, వంగవీటి నాగరాజు, గుడుగుంట్ల సాయి, రమేష్, గరిడేపల్లి లక్ష్మణరావు, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఊరు మందమర్రిలో మలేరియా అవగాహన సదస్సు

● పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

● కలెక్టర్ కుమార్ దీపక్





**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 25:** దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నిరోధించేందుకు దోమల వృద్ధిని అరికట్టాలని, ఇందు కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం ఊరు మందమర్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులు డా. సుధాకర్ నాయక్, డా. ప్రసాద్ లతో కలిసి హాజరై కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నిరోధించవచ్చని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, వర్షాకాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి,ఆయిల్ బాల్స్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధులను నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువలలో చెత్తాచెదారం తొలగించాలని తెలిపారు. మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కిట్ల ద్వారా చర్యలు చేపట్టి, ఉచిత మందుల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణ కొరకు పని చేసి ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నామ్ దేవ్, అల్లాడి శ్రీనివాస్, వైద్యాధికారులు, వైద్యులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చెయ్యాలి

● డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి ఉద్యోగ విరమణ



**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజావాణి):** ఉమ్మడికరీంనగర్.జిల్లా డీటీఎఫ్.శాఖలుసంయుక్తంగా మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహత్తర విద్యా సదస్సును విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఆవాల నరహరి ఉపాధ్యాయులు విద్యాభిమానులు ప్రజాసంఘాల నాయకులను కోరారు జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యా రంగం అనేక మార్పులు సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రభుత్వ విధానాలుప్రైవేటీకరణ ప్రభావం నాణ్యమైన విద్య అందుబాటు వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ అవసరమని తెలిపారుడెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా రంగంవర్తమానం భవిష్యత్తు సవాళు అనే ప్రధాన అంశంపై ఈ విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న మార్పులు విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చ జరుగుతుందని అన్నారుఈ సదస్సుకు వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్ ముఖ్య వక్తగా హాజరై ప్రస్తుత విద్యా పరిస్థితులపై విశ్లేషణాత్మకంగామాట్లాడనున్నారని తెలిపారు ఆయనప్రసంగంఉపాధ్యాయులకు, విద్యార్థులకు విద్యా రంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు విద్యా సదస్సు అనంతరం రాజిరెడ్డి అభినందన కార్యక్రమం ఉంటుందనికావునఉపాధ్యాయులువిద్యాభిమానులు విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ విద్యా సదస్సును విజయవంతం చేయాలని అలాగే ప్రస్తుత విద్యా పరిస్థితులపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి హేమలత డీటీఎఫ్ మండల అధ్యక్షులు బి వేణుగోపాల్ హరీష్ కుమార్ అనూషపద్మ బలరాం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో అన్ని వార్డులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం...

■ అభివృద్ధి లో కోదాడ మున్సిపాలిటిని అగ్ర స్థానంలో నిలుపుతాం...

■ దశల వారీగా అన్ని వార్డులకు సీసీ లు, డ్రైనేజీలు ఇతర వసతులు కల్పిస్తాం..

■ వార్డు కు సంబంధించిన ఏసమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా నా దృష్టి కి తేవాలి..

■ 31వ వార్డు లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు





**కోదాడ ఏప్రిల్ 25/ ప్రజావాణి :** ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో అన్ని వార్డులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం అని కోదాడ మున్సిపల్ ఛైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ మున్సిపల్ పరిధి లోని 31వ వార్డు లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.కోదాడ పట్టణం లో దశల వారీగా అన్ని వార్డులకు సీసీ లు, డ్రైనేజీలు ఇతర వసతులు కల్పిస్తాం అన్నారు.వార్డు కు సంబంధించిన ఏసమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా నా దృష్టి కి తేవాలనీ ఆ సమస్య ను ఎమ్మెల్యే పద్మావతి గారి దృష్టి కి తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు. జిల్లా లో కోదాడ మున్సిపాలిటీ నీ అగ్ర స్థానంలో నిలుపుతాం అన్నారు. డ్రైనేజీ పనులు నాణ్యంగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిపిరి శెట్టి రాజు, ఖాసీం, మైలర శెట్టి భాస్కర్, లైటింగ్ ప్రసాద్ వార్డు ప్రజలు ఉన్నారు.

## యువజన అభివృద్ధి -- క్రీడా ప్రోత్సాహం ప్రజా పాలనలో

● 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్ .



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 25):** యువత సమగ్ర అభివృద్ధి, క్రీడా రంగ ప్రోత్సాహం లక్ష్యంగా యువజన సర్వీసులు ఉ క్రీడల శాఖ రూపొందించిన "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం రోజు కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సిపిఓ సంజీవరావు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలు, ఆరోగ్య సదృఢత, నాయకత్వ లక్షణాల పెంపుదల దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మారథాన్, ఫిజికల్ లిటరసీ కార్యక్రమాలు, యువజన నాయకత్వ సదస్సు, స్పోర్ట్స్ డే వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మే 5 నుండి మే 12 వరకు జిల్లాల్లో జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాల ద్వారా వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నిరుద్యోగ యువత తప్పనిసరిగా పాల్గొని ప్రయోజనం పొందాలని సూచించారు. పోస్టర్‌లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర వేడుకగా వాసవి జయంతి ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు..

● వాసవి మాత జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేత..



**కోదాడ, ఏప్రిల్ 25/ ప్రజావాణి :** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నేడు ఆదివారం కోదాడలోని కోదండ రామాలయ ప్రాంగణంలో ఉన్న వాసవి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాసరావు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత రాయపూడి వెంకటనారాయణలు శనివారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసుమ, ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి లను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పూజల అనంతరం నాగు బండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అంగరంగ వైభవంగా జమ్మికుంటలో హిందూ ధర్మ సమ్మేళనం

- హిందూ ధర్మం పిరికిది కాదు
- హిందువుల్లో చైతన్య ఉంది
- స్వామి సురేష్ ఆత్మరావ్ మహారాజ్
- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ బౌద్ధ ప్రముఖ సామల కిరణ్.లు మాట్లాడుతూ



**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజావాణి)** :జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో హిందూ ధర్మ సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారుహిందూ ధర్మం భారతదేశంలోని ఏకైక ధర్మం హిందూ ధర్మమని ఆ ధర్మానికి కాపాడాడు కోసం కృషి చేస్తున్న ఆర్ఎస్ఎస్ మనం ఎంతో రుణపడి ఉన్నామని వారు అన్నారుఈ కార్యక్రమంలో కార్యక్రమం అధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి, కరీంనగర్ విభాగ్ భౌతిక్ ప్రముఖు సామల కిరణ్ జి సామాజిక సమరసిక వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా దావులూరు మురళికి గందె రఘు యమసాని సురేష్ దాసరి రవీందర్ సందిరి సారంగపాణి ఎక్కడి రగోతం రెడ్డి ఆవాల రాజారెడ్డి అనేక మంది హిందూ బంధువులు పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానం లోని సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 25 (ప్రజావాణి )**:దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (25.04.2026) కచ్ఛపి కృపాసాధన వీణా ట్యూటోరియల్, హైదరాబాద్ వారిచే వీణానాదం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ వీణనాదకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వక్రతుండమహాకాయ, శివతాండవం, భో... శంభో, ముదాకరాతమోదకం, శివాష్టకం, శివస్తోత్రం మొదలైన పలుగీతాలు , అష్టకాలు మొదలైనవాటిని ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమములో వీణా సహకారాన్ని శ్రీరాగలక్ష్మి, సూర్యాంశ్, శ్రీజన్య, నాగేశ్వరి, నాగద్యుత్, మమత, వాగ్వేద, మహతి, మృదంగ సహకారాన్ని పంచవటి శ్రీనివాస్ అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 25**పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వార్డు కౌన్సిలర్లతో కలిసి ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ అబి .వృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు గారి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు 4వ వార్డులోని రైల్వే స్టేషన్ రోడ్ హనుమాన్ నగర్‌లో రూ. 30 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం, 5వ వార్డులో రూ. 18 లక్షలతో వ్యవసా య మార్కెట్ ఆవరణలో మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి రేకుల షెడ్ మరియు టాయిలెట్లు నిర్మాణం, అలాగే 10వ వార్డు లోని క్రిస్టియన్ స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేపడు తున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది మరియు పట్టణ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, అక్కేపల్లి సుజాత క్రాంతి, పూదరి అనూష మహేందర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, సాగర్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ప్రజా ప్రభుత్వం అండ..

- కాంగ్రెస్ సర్కార్ రైతు పక్షపాతి..
- రైతు సంక్షేమానికి పెద్దపీట..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి, పెద్దపల్లి -- ఏప్రిల్ 25:**పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్, అప్పన్నపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులు, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అన్నదాతలకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కోతల పేరిట రైతుల శ్రమను దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి మద్దతు ఇస్తూ, కొనుగోళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యానికి 15 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని కోరారు. వర్షాలు వచ్చినా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వివిధ రకాల ధాన్యాల రేట్లను సూచించే పట్టికలను కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మల గుడి శివాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనంలో

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట ఏప్రిల్ 25 ( ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి ఆవరణంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూజమ్మికుంట పట్టణం హిందూ బంధువులతో కళకళలాడుతుంది అంటూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శ్రీరామ భక్త ఆంజనేయ స్వామి వారి మలదారులు వివిధ హిందూ బంధువులతో కూడిన భక్తి బాటలు ఆలపించి ప్రస్తుత యువత చెడు వ్యసనాలకు,చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఇలా ఆధ్యాత్మకం వైపు వెళ్ళి ఇలా భక్తి శ్రద్ధలతో భగవంతుణ్ణిఆరాధిస్తూ, కుటుంబసభ్యును,పెద్దలను గౌరవించే విధంగా ఉండాలని తెలుపుతూ ఇక్కడకు వచ్చినటువంటి హిందూ బంధువులకు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఆ భగవంతుణ్ణి కృపకటక్షలు ఎల్లవేళల ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చందా రాజు,శీలం శ్రీనివాస్, మాచర్ల రాజు,లక్ష్మణ్,వేణు మరియు స్వామి సురేష్ ఆత్మరావ్ మహారాజ్ అధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి, కరీంనగర్ విభాగ్ భౌతిక్ ప్రముఖు సామల కిరణ్ జి , సామాజిక సమరసిక వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా శ్రీ, దావులూరు మురళికి ,గందె రఘు, యమసాని సురేష్, దాసరి రవీందర్, సందిరి సారంగపాణి, ఎక్కడి రగోతం రెడ్డి, ఆవాల రాజారెడ్డి, హిందూ బంధువులు పాల్గొన్నారు..

# విద్యతోనే సమాజాభివృద్ధి.

- మంథని మున్సిపల్ చైర్మన్ ఒ డ్నాల శ్రీనివాస్
- మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఎఫ్ సెట్ అధ్యయన సామాగ్రి పంపిణీ.



**మంథని. మన ప్రజావాణి.** విద్యతోనే సమాభివృద్ధి జరుగుతుందని మంతని మునిసిపల్ చైర్మన్ ఒ డ్నాల శ్రీనివాస్ అన్నారు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు సహకారంతో ఇంటర్లో ఎక్కువ మార్కులు సాధించి ఎఫ్ సెట్ కు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్య మైన ఎఫ్ సెట్ అధ్యయనసామాగ్రిని మంతిని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఒ డ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ వెంకన్న జిల్లా అధికార ప్రతినిధి సె గ్గం రాజేష్ విశ్రాంత ఉపాధ్యాయుడు గణపతి చేతుల మీదుగా పంపిణీ చేశారు విద్యార్థులు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం నూకల కమల్ స్రవంతి శ్రీమతి నిహారిక లక్ష్మి వంశీధర్ పాల్గొన్నారు

# ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ



**తవనంపల్లి ఏప్రిల్ 25 ప్రజావాణి :** తవనంపల్లి మండలం లోని మలేరియా దినోత్సవాన్ని జోనల్ మలేరియా అధికారి డా. నిర్మల్ అలెగ్జాండర్, జిల్లా మలేరియా అధికారి డా. నవీన్ తేజ్ రాయల్ ఆధ్వర్యంలో తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తవణంపల్లె పుర వీధులలో మలేరియా అంతం పై ర్యాలీ నిర్వహిస్తూ మలేరియా అంతం మనందరి పంతం అంటూ నినాదాలు చేస్తూ తవణంపల్లి పుత్తూరు రోడ్డు నందు మానవ హారం నిర్వహించి మలేరియా అంతం పై ప్రతిజ్ఞ చేసి మరియు జిల్లా పరిషత్ హైస్కూలు నందు సమావేశమై మలేరియా వ్యాధిని నిర్మూలన చేయుటకు కలిసికట్టుగా పనిచేయాలని 2030 నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలన చేయుటకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని జోనల్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్, జిల్లా మలేరియా అధికారి డా. నవీన్ తేజ్ రాయల్, మండల వైద్య అధికారులు డాక్టర్ టి.ప్రియాంక,డా. టి.ఎస్.మోహన వేలు, డా. కేశవనారాయణ, సి.హెచ్.ఓ జ్ఞానశేఖర్, సబ్ యూనిట్ అధికారి భాను ప్రకాష్, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఏం.ఎల్.హెచ్.పి లు, కార్యాలయ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన

- మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహరెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 25** ఎలిగేడు మండలంలోని నర్సాపూర్, కట్టకిందపల్లి, సుల్తాన్పూర్ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, సుల్తాన్పూర్ సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ సమ్మయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఘట్కేసర్ ట్రాఫిక్ పోలీసుల



**ఘట్కేసర్, ఏప్రిల్ 25 (ప్రజావాణి):**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డి-మార్ట్ సమీపంలో ఘట్కేసర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ రవీందర్ నేతృత్వంలో జరిగిన ఈ ప్రత్యేక తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 8 మంది పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ రవీందర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీనయ్య, ఎస్సై ప్రసాద్, ఏఎస్ఐ తిరుపతిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఐడీతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయండి : హెచ్‌సీఏలో అవకతవకలపై హైకోర్టు తీర్పు



**హైదరాబాద్:** క్రికెట్ అసోసియేషన్‌లో చోటు చేసుకున్న అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో దర్యాప్తు చేయాలని హైకోర్టు ఆదేశించింది. సీనియర్ ఐపీఎస అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరగాలన్న న్యాయస్థానం, అపెక్స్ కౌన్సిల్ జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పని చేయాలని ఆదేశించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు స్వయం ప్రతిపత్తి ఉందన్న కారణంగా న్యాయ వ్యవస్థ పరిధి నుంచి తప్పించుకోలేరని, అవినీతి అక్ర మాలు జరిగినప్పుడు పారదర్శకత విషయంలో కోర్టులు జోక్యం చేసుకుంటాయని జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పు వెలువరించారు సీఐడీతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయండి : హెచ్‌సీఏలో జరిగిన అవకతవకలపై దర్యాప్తునకు సీఐడీతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఐపీఎస్ హోదాలోని అదనపు కమిషనర్ నేతృత్వం వహించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఏకసభ్య కమిటీగా నియమించిన జస్టిస్ పి.నవీన్‌రావు నేతృత్వంలో అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ పని చేయాలని ఆదేశించింది. హెచ్‌సీఏను బీసీసీఐ స్వాధీనం చేసుకోవాలని, ఆర్థిక అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని, 2025లో జరిగిన సమావేశాన్ని రద్దు చేయాలని కోరుతూ సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్ను విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక ఈ మేరకు తీర్పు వెలువరించారు. జస్టిస్ నవీన్‌రావుకు బాధ్యతలు : హెచ్‌సీయూలో జరుగుతున్న అవకతవకలకు తార్కిక ముగింపునిచ్చేందుకే సిట్ దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పు చేశారని గానీ, చేయలేదని గానీ అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, అనుమానాలను నివృత్తి చేసి చట్టబద్ధ వ్యవస్థగా కొనసాగించడానికి ఇది ఒక అడుగు అని నగేశ్? భీమపాక పేర్కొన్నారు. అసోసియేషన్‌లో అవకతవకలపై విచారణకు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు వరకు పలు కమిటీలను ఏర్పాటు చేశాయని, లోపాలు, ఆర్థిక అవకతవకల వివరాలను ఆయా కమిటీలు సమర్పించిన నివేదికల్లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. కొత్తగా ఎంపికైన అపెక్స్ కౌన్సిల్‌కు బాధ్యతలు అప్పగిస్తే మళ్లీ నిర్వహణ లోపాలు, ఆరోపణలపై పిటిషన్ దాఖలు కావడంతో పర్యవేక్షణ బాధ్యతను మాజీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావుకు హైకోర్టు అప్పగించిందని వివరించారు. విచారణ ప్రక్రియకు ముగింపు కనిపించట్లేదు : అసోసియేషన్‌తో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న శక్తిమంతమైన వ్యక్తుల ప్రోత్సాహంతోనే కేసుల విచారణ ప్రక్రియకు ముగింపు కనిపించట్లేదని జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. సిట్ కేసు నమోదు చేసి పరిపాలన, నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత కమిటీ వద్ద ఉన్న రికార్డులు, జస్టిస్ అనిల్ ఆర్.దవే, జస్టిస్ జి.వి.సీతాపతి, జస్టిస్ నిసార్ అహమ్మద్ కక్రూ, జస్టిస్ నవీన్‌రావు ఇచ్చిన నివేదికలు సహా ఇతర సమాచారాన్ని సిట్ సేకరించవచ్చని తెలిపారు. రాష్ట్ర ఏజెన్సీలు, హెచ్‌సీఏ కార్యనిర్వాహకులు, ఉద్యోగులు, అధికారులు సిట్‌కు సహకరించి, అవసరమైన రికార్డులు, సమాచారం అందించాలని ఆదేశించారు. సిట్ దర్యాప్తునకు ఆదేశించినందున పరిపాలన బాధ్యతను బీసీసీఐకి అప్పగించాల్సిన అవసరం ప్రస్తుతం లేదని తీర్పులో పేర్కొన్నారు. ఆయన పర్యవేకరించకపోవడం సహా నవీన్‌రావు ఉనికిని అపెక్స్ కౌన్సిల్ అంగీకరించలేదన్నారు. నవీన్‌రావు హయాంలో 1500కు పైగా మ్యాచ్‌లు జరిగాయని, పలు టోర్నమెంట్లలో జట్ల ఆటతీరు గణనీయంగా మెరుగుపడటం, జాతీయ స్థాయిలో రాష్ట్రం రెండు టైటిళ్లు గెలుపొందిందని గుర్తు చేశారు. ఆయన నియామకం ఫలితాన్నిచ్చిందని, మరింత స్వేచ్ఛ కల్పిస్తే క్రికెట్ ప్రమాణాల్లో మెరుగుదల కొనసాగుతుందని జస్టిస్ నగేశ్ భీమపాక పేర్కొన్నారు. అందుకే దర్యాప్తు పూర్తై, కోర్టు నిర్ణయం వెలువరించే వరకు జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలోనే అపెక్స్ కౌన్సిల్ పనిచేయాలని ఆదేశించారు. క్రికెట్‌కు సంబంధించి నిర్ణయాలు తీసుకునేందుకు ఏకసభ్య కమిటీకి పూర్తి అధికారం ఉందని స్పష్టం చేశారు. ఏకసభ్య కమిటీ సభ్యులుగా జస్టిస్ నవీన్‌రావుకు రూ.5 లక్షల వేతనం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.

# కవిత తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. (శనివారం) హైదరాబాద్ వేదికగా కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారు..నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు.

# హైదరాబాద్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న 34 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వారిని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరికాసేపట్లో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. లొంగిపోయి మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్ వాసులేనని పోలీసులు తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో 41 మంది మావోయిస్టులు.. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న సైతం లొంగిపోయారు. ఈ నెల రెండో వారంలో దాదాపు 30 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. తాజాగా మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే కావడం గమనార్హం. దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ 'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో మావోయిస్టుల సంఖ్య దేశంలో దాదాపుగా తగ్గిపోయింది.

# ప్రభుత్వంతో జేఏసీ నేతల చర్చలు సఫలం - రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు



టీజీఎస్‌ఆర్టీసీ ఐకాస నాయకులతో తెలంగాణ ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. 11 % ఫిట్‌మెంట్ ఇవ్వడానికి నిర్ణయించినట్లు అర్ధరాత్రి ఒంటిగంటకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంలో టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో కమిటీ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మిగతా అంశాలను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం, కార్మిక సంఘాలు కూర్చొని పరిష్కరించుకోవాలని తీర్మానించినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రభుత్వం ముందు 32 డిమాండ్లను ఉంచిన ఐకాస నేతలు : చర్చలు సఫలం అయ్యాయని, బస్సులు యథావిధిగా నడుస్తాయని రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. చర్చలు సఫలమవడంతో కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. దీంతో 3 రోజులపాటు జరిగిన సమ్మెకు తెరపడినట్లయ్యింది. ఈరోజు ఉదయం తొలి షిఫ్టు నుంచి బస్సులు రోడ్డెక్కాయి. డిప్యూటీ సీఎం, మంత్రుల బృందంతో చర్చలు జరిపిన ఐకాస నేతలు 32 డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు ఉంచారు. ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ శంకర్‌గౌడ్‌కి నివాళి అర్పిస్తూ మీటింగ్? ప్రారంభంలో మంత్రులు, అధికారులు, ఐకాస నాయకులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. తొలుత అధికారులతో, తర్వాత మంత్రులతో సమావేశం : తెలంగాణ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడంతో ఐకాస ఛైర్మన్ ఈదురు వెంకన్నతో పాటు నేతలు అశ్వత్థామరెడ్డి, థామస్‌రెడ్డి, మౌలానా, హనుమంతు ముదిరాజ్, మల్లేశ్ తదితరులు ఉదయం సచివాలయానికి వచ్చారు. ఉదయం 11 గంటలకు కమిటీలోని సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రారంభమైన చర్చలు భోజన విరామ సమయంలో ముగిశాయి. అనంతరంపొన్నం ప్రభాకర్, కమిటీలోని అధికారులు భట్టి విక్రమార్క ఛాంబర్‌కు వెళ్లి చర్చల సారాంశాన్ని వివరించారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం అధ్యక్షతన టీజీఎస్?ఆర్టీసీ జేఏసీ నాయకులతో సచివాలయంలో మీటింగ్ మొద లైంది. ఈ మీటింగ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామితో పాటు సీఎస్ రామకృష్ణారావు, అధికారుల కమిటీ ఛైర్మన్ వికాస్‌రాజ్, ఉన్నత అధికారులు సందీప్‌కుమార్ సుల్తానియా, దానకిశోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఐకాస నాయకులు హాజరయ్యారు. వేతన సవరణలు చేయాలి : తొలుత ఐకాస నేతలు తమ 32 డిమాండ్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఒక్కో అంశంపై సమగ్రంగా ఉపముఖ్యమంత్రికి, మంత్రులకు వివరించారు. వారంతా చెప్పిన విషయాలన్నింటినీ మంత్రుల బృందం సవివరంగా నోట్ చేసుకుంది. టీజీఎస్‌ఆర్టీసీ అంతకువ ఐందు భట్టి విక్రమార్క ఐకాస నేతలతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం ప్రభుత్వానికి లేదని, 'ఇది మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం' అని స్పష్టం చేశారు. ఆర్టీసీ తెలంగాణలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అనీ, ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి చెందడం చాలా బాధాకరమని, వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా సరే, ప్రాణం అత్యంత విలువైనదని అన్నారు. శంకర్‌గౌడ్ మృతితో ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం తరఫున తాము, కార్మిక సంఘాల నేతలుగా మీరు సమష్టిగా కార్మికులకు పిలుపునిద్దామని సూచించారు.

గత ప్రభుత్వం అమలు చేయలేదు : ఐకాస నేతలు మాట్లాడుతూ 2 వేతన సవరణలు అమలు చేయడం, ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగుల విలీనంతో పాటు కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఉద్యోగుల ఇతర సమస్యలనూ వివరించారు. టీజీఎస్ ఆర్టీసీలో యూనియన్లు లేకపోవడంతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం జరగలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 55 రోజుల సమ్మె చేసినప్పటికీ హామీల్ని అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం 2013 వేతన సవరణ బాండ్స్ రూ.280 కోట్ల బకాయిల్ని తీర్చడంతో పాటు 2017 సంవత్సరానకి సంబంధించి పీఆర్సీ, పెండింగ్ డీఏలు లేకుండా ఇచ్చిందని తెలిపారు.

శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం : శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ఆర్టీసీ జేఏసీ నేతలు నిర్ణయించారు. కార్మికుల వేతనం నుంచి రూ.300 లేదా రూ.200 ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రతీ ఉద్యోగి రూ.300 లు ఇస్తే రూ.1.30 కోట్లు, రూ.200 లు ఇస్తే రూ.75 లక్షలు శంకర్‌గౌడ్ కుటుంబానికి ఇవ్వనున్నారు.

# కొత్త రాజకీయ పార్టీ ప్రకటించిన కవిత - 'టీఆర్ఎస్'గా నామకరణం





**మేడ్చల్ జిల్లా :** మునీరాబాద్ వేదికగా నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేసినట్లు ఆమె వెల్లడించారు. నేడు పార్టీ ప్రకటన నేపథ్యంలో ఉదయం ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత, తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం పది గంటలకు మునీరాబాద్ సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. పార్టీ పేరు ప్రకటన సహా జెండా, ఎజెండాను కవిత వెల్లడించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిం చిన అనంతరం పార్టీ ఆవిర్భావ సభకు హాజ రయ్యారు. అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమకారులు ఈ సమావేశానికి హాజర య్యారు. అన్ని జిల్లాల నుంచి సభకు జనాన్ని సమీకరించారు. ఆవిర్భావ సభకు హాజరైన కార్యకర్తలు, అతిథులకు 35 రకాల తెలంగాణ రుచులతో భోజనాలు ఏర్పాటు చేశారుఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తె లంగాణ భవిష్యత్తు రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన ప్రజల ముందుకు వచ్చింది. మా పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు, రాజకీయ అధికారం ఉండాలి. రాజకీయ అధికారం తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా, ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**కట్టంగూర్, ఏప్రిల్ 25 :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూర్ మండలంలోని మునుకుంట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. లారీ కొరతతో కాంటాలు వేయడం లేదని రైతులు తెలుపడంతో అక్కడే వారితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, మిల్లర్ల నిర్లక్ష్యంతో కొనుగోళ్ల ప్రక్రియ మందగించిందని విమర్శించారు. వారానికి ఒక లారీ కూడా ధాన్యం ఎగుమతి కావడం లేదని, అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లను చేపట్టకపోతే సోమవారం తాసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కవితకు రాజకీయ సమాధి కట్టింది బీజేపీనే



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వారిని, బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా-పాకిస్తాన్ విభజన ప్రక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండం టూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

# 5 రోజులే గడువు అజారుద్దీన్ రాజీనామా తప్పదా ప్లాన్ 'బి' సిద్ధం చేసిన సర్కార్!



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** అజారుద్దీన్ మంత్రి పదవి కొనసాగింపుపై అనిశ్చితి నెలకొంది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఐదు రోజుల్లో గవర్నర్ ఆమోదించకపోతే రాజీనామా చేయక తప్పని పరిస్థితి నెలకొంది. రెండు, మూడు రోజుల్లో లోక్‌భవన్ నుంచి శుభవార్త వస్తుందని ప్రభుత్వవర్గాలు ఆశాభావంతో ఉన్నాయి. ఒకవేళ గవర్నర్ సానుకూల నిర్ణ యం తీసుకోకపోతే రాజీనామా చేయించి, కొన్ని రోజుల తర్వాత మంత్రిగా మళ్లీ ప్రమాణం చేయించాలని ప్లాన్ బి సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. చట్టపరంగా వీలుకాకపోతే కేబినెట్ నుంచి వైదొలగాల్సి వస్తే ఏం చేయాలనే అంశంపై కాంగ్రెస్‌లో విస్తృత చర్చ సాగుతోంది. లోక్‌భవన్ నిర్ణయం కోసం ఎదురుచూపులు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సమయంలో అనూహ్యంగా కేబినెట్‌లో చేరిన అజారుద్దీన్ మంత్రి పదవిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30కి ఆరు నెలలు కానుంది. గతేడాది అక్టోబరు 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆరు నెలల్లో ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే కాకపోతే పదవికి రాజీనామా చేయక తప్పదు. పెండింగ్‌లో ఉన్న అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై లోక్‌భవన్ నిర్ణయం కోసం అజార్ మద్దతుదారులతో పాటు ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. ఈ నెల 18న సీఎస్ రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి న్యాయ, పరిపాలన పరిస్థితి, నిబంధనలు, ఉత్తర్వులపై వివరణ ఇచ్చారు. ఎదురు చూస్తూనే ప్లాన్ బి సిద్ధం : మరుసటి రోజు స్వయంగా గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అజారుద్దీన్, కోదండరామ్ అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరినా ఇంకా ఎలాంటి నిర్ణయం రాలేదు. లోక్‌భవన్ నుంచి త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు ఆశిస్తున్నాయి. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ ఆమోదిస్తారని ఎదురు చూస్తూనే ప్లాన్ బి సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే అజారుద్దీన్‌తో రాజీనామా చేయించి, కొన్నిరోజుల వ్యవధితో మంత్రిగా మళ్లీ ప్రమాణం చేయించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆ అంశంపై న్యాయ నిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. పదవి దక్కుతుందని పార్టీలో ప్రచారం : గవర్నర్ వద్ద సీఎం ఆ ప్రస్తావన తెచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ ఆమోదిస్తారా లేదా రాజీనామా చేసి మరోసారి మంత్రిగా ప్రమాణం చేస్తారా లేదా కేబినెట్ నుంచి తప్పుకుంటారా అనే అంశాలు ప్రస్తుత రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. అజార్ మంత్రివర్గంలో కచ్చితంగా కొనసాగుతారని, తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే మరో కీలక పదవి దక్కుతుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితికి కారణం ఏంటంటే? : సుమారు మూడేళ్లుగా కొనసాగుతున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ వివాదమే ఈ పరిస్థితికి దారి తీసింది. 2023 జులై 31న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీలుగా బీఆర్?ఎస్? ప్రభుత్వం సిఫార్సు చేసింది. అయితే వారిద్దరికీ రాజకీయ అనుబంధం ఉందన్న కారణంతో అదే ఏడాది సెప్టెంబర్ 19న అప్పటి గవర్నర్ తమిళిసై కేబినెట్ నిర్ణయాన్ని తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయంపై శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ పెండింగ్‌లో ఉండగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 2024 జనవరి 13న కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని గవర్నర్‌కు సిఫార్సు చేసింది.

# 36 బంతుల్లో సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీ



క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒక 15 ఏళ్ల బాలుడు విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో వైభవ్ బ్యాటింగ్ చూస్తుంటే మైదానంలో పరుగుల వరద పారిందని చెప్పవచ్చు. టాస్ గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసిన ఇతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. అంటే దాదాపు 92 పరుగులు కేవలం బౌండరీల రూపంలోనే రావడం గమనార్హం. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో అనుభవం ఉన్న సన్‌రైజర్స్ బౌలర్లను ఈ చిన్న కుర్రాడు గల్లీ క్రికెట్ రేంజ్‌లో ఆడుకున్నాడు. వేగంగా వస్తున్న బంతులను అలవోకగా స్టాండ్స్‌లోకి పంపిస్తూ స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు. పవర్‌ప్లే ముగిసే సమయానికే రాజస్థాన్ స్కోరును ఆకాశానికి తీసుకెళ్లిన వైభవ్, ప్రతి బౌలర్‌ను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డాడు. అతనిలోని ఆత్మవిశ్వాసం, బంతిని బాదే తీరు చూస్తుంటే భవిష్యత్తు భారత క్రికెట్‌కు ఒక ధ్రువతార దొరికిందని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు క్రిస్ గేల్ (30 బంతులు) పేరిట ఉండగా, టీనేజ్ వయసులో ఇంత తక్కువ బంతుల్లో శతకం బాదిన ఘనత మాత్రం వైభవ్‌కే దక్కుతుంది. ఈ అద్భుత ప్రదర్శనతో వైభవ్ సూర్యవంశీ రాత్రికి రాత్రే గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. 15 ఏళ్ల వయసులో ఒత్తిడిని అధిగమించి, ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడటం క్రికెట్ పండితులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వైభవ్ ఇన్నింగ్స్ ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ లైనప్ పూర్తిగా చెల్లాచెదురైపోయింది. స్టేడియం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించిన ఈ యువ ఆటగాడు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భారీ స్కోరును అందించాడు. ఈ సీజన్‌లోనే కాకుండా ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోవడం ఖాయం. భవిష్యత్తులో ఈ వండర్ కిడ్ మరెన్ని అద్భుతాలు చేస్తాడో వేచి చూడాలి.



# సృష్టించిన కేఎల్ రాహుల్..

ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డు నమోదైంది. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ టోర్నీలో 150 పరుగులు సాధించిన మొట్టమొదటి భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ మెగా టోర్నీలో ఒక ఇన్నింగ్స్‌లో 150కి పైగా పరుగులు సాధించిన ఘనత కేవలం వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ ఎలైట్ జాబితాలో కేఎల్ రాహుల్ చేరాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మైదానంలో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించి అభిమానులను ఉర్రూతలూగించాడు. పదునైన బౌలింగ్‌ను సైతం ధీటుగా ఎదుర్కొంటూ ఏ దశలోనూ తగ్గకుండా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. స్వదేశీ ఆటగాళ్లలో ఇప్పటివరకు ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డులన్నింటినీ చెరిపేస్తూ భారత క్రికెట్ అభిమానులకు మరపురాని ఆనందాన్ని పంచాడు. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ భారీ స్కోరును అందుకున్న తొలి భారతీయుడిగా రాహుల్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవాళీ బ్యాటర్లు ఎవరికీ సాధ్యంకాని అరుదైన ఫీట్‌ను సాధించి అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. గత రికార్డులను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే, 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగిన క్రిస్ గేల్ అజేయంగా 175 పరుగులు చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే 2008 ప్రారంభ సిజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ బ్రెండన్ మెకల్లమ్ ఆర్సీబీపై 158 పరుగులు సాధించాడు.

# భారీ టార్గెట్‌ను చేజ్ చేసిన పంజాబ్

**ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ మెరుపు ఆరంభం**

**కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సమయోచిత బ్యాటింగ్**



టార్గెట్ 265.. టోర్నీలోనే బెస్ట్ బౌలింగ్ సైడ్ అని పేరు తెచ్చుకన్న ఢిల్లీ.. ఎంత బ్యాటింగ్ లైనప్ ఉన్నా, ఇంత భారీ టార్గెట్ అంటే ప్రెజర్‌లో కష్టమే అనుకున్నారు. కానీ 265 కాదు కదా.. 300 టార్గెట్ కూడా ఈజీగా ఛేజింగ్ చేసేలా ఉన్నారు పంజాబ్ కింగ్స్. ఢిల్లీ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కొట్టి పడేశారు. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ ప్రారంభించిన మెరుపు ఆరంభాన్ని అందిస్తే.. సర్పంచ్ సాబ్ దిమ్మతిరిగే ఫినిషింగ్ ఇచ్చాడు. ప్రభుసిమ్రన్ సింగ్ అయితే ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 29 బంతుల్లో 76 (9 ఫోర్లు, 5 సిక్సులు) పరుగులు సాధించాడు. ప్రియాన్ష్ సైతం కేవలం 17 బంతుల్లో 43 (2 ఫోర్లు, 5 సిక్సులు) బాదాడు. వీరిద్దరు ఔటైన తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. 36 బంతుల్లో 71 (3 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు బాది.. జట్టుకు విజయాన్ని అందించాడు. ఇక ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ 2 వికెట్లు పడగొట్టగా.. విప్రాజ్, అక్షర్ చెరో వికెట్ తీసుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 264 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్, నితీష్ రాణా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. కేఎల్ రాహుల్ కేవలం 67 బంతుల్లో 152 (16 ఫోర్లు, 9 ఫోర్లు) పరుగులు బాదగా.. నితీష్ రాణా 44 బంతుల్లో 91 (11 ఫోర్లు, 4 సిక్సులు) పరుగులు సాధించాడు. ఆరంభంలో పథుమ్ నిస్సంక (11) తక్కువ పరుగులకే ఔటయ్యాడు. ఐతే, వన్‌డౌన్‌లో వచ్చిన నితీష్ రాణాతో కలిసి కేఎల్ రాహుల్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరు కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 220 పరుగులు జతచేశారు. 19వ ఓవర్‌లో నితీష్ ఔటయ్యాడు. ఇక పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, బార్ట్‌లెట్ చోరో వికెట్ తీసుకున్నారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలో 265 పరుగులు చేసి గెలుపొందింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(26 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 76), ప్రియాన్ష్ ఆర్య(17 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 43), శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 71 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్(2/46) రెండు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్ తలో వికెట్ తీసారు. 28, 35 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద శ్రేయస్ అయ్యర్ ఇచ్చిన రెండు సునాయస క్యాచ్‌లను కరుణ్ నాయర్ నేలపాలు చేశాడు. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో ఒకటి కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో మరో క్యాచ్‌ను కరుణ్ నాయర్ అందుకోలేక పోయాడు. ఈ అవకాశాలతో చెలరేగిన శ్రేయస్ అయ్యర్.. పంజాబ్ కింగ్స్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో ప్రియాన్ష్ ఆర్య ఇచ్చిన క్యాచ్‌ను లుంగి ఎంగిడి నేలపాలు చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అతను తీవ్రంగా గాయపడి మ్యాచ్‌కు దూరమయ్యాడు. క్యాచ్‌తో పాటు అతని గైర్హాజరీ ఢిల్లీ క్యాపిటల్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. అక్షర్ పటేల్ వేసిన 9వ ఓవర్‌లో కూపర్ కానల్లీ ఇచ్చిన క్యాచ్‌ను ముఖేష్ కుమార్ అందుకొని బౌండరీ లైన్ తాకాడు. దాంతో ఈ క్యాచ్ కాస్త సిక్సర్‌గా మారింది. ఓవరాల్‌గా నాలుగు క్యాచ్ డ్రాప్స్ ఢిల్లీ క్యాపిటల్స్ పతనాన్ని శాసించాయి. లుంగి ఎంగిడి గాయపడక పోయినా ఫలితం మరోలా ఉండేది. కట్టడిగా బౌలింగ్ చేయడంలో ఎంగిడి దిట్ట. కానీ తీవ్రమైన గాయంతో అతను మైదానం వీడాల్సి వచ్చింది.

# సింధు కంటి పక్కన వింత పరికరం!?



ఇటీవల జరిగిన ఉబెర్ కప్ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కంటి పక్కన(కణత భాగంలో) ఓ స్టిక్కర్ లాంటి పరికరాన్ని ధరించి కనిపించింది. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఆ పరికరం అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు అది ఏంటి? ఆటలో దానికి ఉన్న ప్రాముఖ్యత ఏంటనే చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది. నిజానికి అది ఓ అత్యాధునిక పరికరం.. దీనిని 'టెంపుల్' అని పిలుస్తున్నారు. ఈ పరికరం అథ్లెట్ల మానసిక స్థితిని అంచనా వేయడానికి రూపొందించబడింది. ఇది ప్రధానంగా మెదడులోని రక్త ప్రసరణను, ఆలోచనల తీవ్రతను, ఏకాగ్రత స్థాయిలను ట్రాక్ చేస్తుంది. ఆట సమయంలో క్రీడాకారులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారు? వారు ఏ సమయంలో అత్యంత ఏకాగ్రతతో ఉన్నారు? వంటి అంశాలను ఈ పరికరం డేటా రూపంలో విశ్లేషిస్తుంది. అథ్లెట్ల 'మెంటల్ స్టేటస్'ను అర్థం చేసుకోవడం ద్వారా వారి ప్రదర్శనను మరింత మెరుగుపరచడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ వెనుక ప్రముఖ వ్యాపారవేత్తలు ఉన్నారు. జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ టీమ్ ఈ పరికరాన్ని అభివృద్ధి చేసింది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఓ రకంగా చెప్పాలంటే.. స్పోర్ట్స్ టెక్నాలజీలో ఇదొక కొత్త విప్లవం అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ 'టెంపుల్' పరికరం ఇంకా టెస్టింగ్ దశలోనే ఉంది. ఓ అంతర్జాతీయ మ్యాచ్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని మొదటిసారిగా పీవీ సింధుపై పరీక్షించారు. మైదానంలో ఆటగాళ్ల మెదడు ఏ విధంగా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఈ డేటా కోచ్‌లకు, శాస్త్రవేత్తలకు ఎంతో కీలకం కానుంది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ క్రీడా ప్రపంచంలో మరింత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# సాయి సుదర్శన్ సెంచరీ చేసినా గుజరాత్‌కు నిరాశే



డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ అదరగొడుతూ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సెంచరీతో విజృంభించినా కూడా గుజరాత్ టైటాన్స్‌కు నిరాశే ఎదురైంది. విరాట్ కోహ్లీ, పడిక్కల్ వేగంగా చేసిన అర్థ సెంచరీలతో మిగతా బ్యాటర్లు దూకుడుగా ఆడడంతో బెంగళూరు ఐదో విజయాన్ని సొంతం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్‌లలో 3 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్‌తో కలిసి సాయి సుదర్శన్ అదిరే ఆరంభమిచ్చారు. ఓపెనర్ సాయి సుదర్శన్(100) సంచలన ఇన్నింగ్స్ ఆడి సెంచరీ నమోదు చేశాడు. బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన సాయి శతకం బాట పట్టాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(32)తో రాణించగా.. జోస్ బట్లర్(25) మెరిశాడు. జేసన్ హోల్డర్(23 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (19) కొన్ని షాట్లు ఆడడంతో గుజరాత్ భారీ స్కోర్ నమోదుచేసింది. పరుగులకు కళ్లెం వేసినా వికెట్లు తీయడంలో బెంగళూరు బౌలర్లు విఫలమయ్యారు. అతికష్టంగా మూడు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. గుజరాత్ విధించిన లక్ష్యాన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు వికెట్ల నష్టానికి 18.5 ఓవర్‌లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ (81) భారీ ఇన్నింగ్స్ ఆడగా.. పడిక్కల్ అదే స్థాయిలో దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ నమోదు చేశాడు. 44 బంతుల్లో కోహ్లీ 81 పరుగులు చేయగా.. వాటిలో 8 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. జాకబ్ బెతెల్ 14 పరుగులకే ఔటయిన వేళ క్రీజులోకి వచ్చిన పడిక్కల్ 27 బంతుల్లో 55 పరుగులు చేసి ధనాధన్ అర్ధ సెంచరీ నమోదు చేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (8), జితేశ్ శర్మ (10), టిమ్ డేవిడ్ (10) కొంత స్కోర్ చేయగా.. ఆఖరులో కృనాల్ పాండ్యా భారీ షాట్లు ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. బ్యాటర్లు చేసిన లక్ష్యాన్ని గుజరాత్ బౌలర్లు కాపాడలేకపోయారు. మొదట దూకుడుగా ప్రదర్శన కనబర్చినా ఆవగింజంతా అదృష్టం కూడా కలిసిరావడంలో బెంగళూరు ఓటమిపాలైంది. రషీద్ ఖాన్ 2 వికెట్లు తీయగా.. జేసన్ హోల్డర్, సిరాజ్ తలా ఒక్కో వికెట్ తీశారు.

# ఆర్సీబీ ఖాతాలో చెత్త రికార్డు..



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. మ్యాచ్ గెలుపొందినా కానీ ఆర్సీబీ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ అద్భుత సెంచరీతో చెలరేగడంతో.. ఐపీఎల్ చరిత్రలో ప్రత్యర్థి ఆటగాళ్లకు అత్యధిక సెంచరీలు(15) సమర్పించుకున్న మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఇప్పటివరకు 14 సెంచరీలతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేరిట ఉన్న ఈ రికార్డును ఆర్సీబీ అధిగమించి ఈ చెత్త రికార్డులో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ కేవలం ఆర్సీబీకి చేదు జ్ఞాపకాన్ని మిగల్చడమే కాకుండా సాయి సుదర్శన్ కెరీర్లో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. సాయి సుదర్శన్ తన సెంచరీ ద్వారా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 47 ఇన్నింగ్స్‌ల్లోనే సాయి సుదర్శన్ ఈ ఘనత సాధించి, దిగ్గజ ఆటగాడు క్రిస్ గేల్ (48 ఇన్నింగ్స్‌లు) రికార్డును తుడిచిపెట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న ఆటగాళ్ల జాబితాలో సుదర్శన్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ మొదటి వికెట్‌కు 128 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు బలమైన పునాది వేశారు. గిల్ 32 పరుగులకు ఔట్ అయినప్పటికీ, సుదర్శన్ తన దూకుడును కొనసాగించి మూడో ఐపీఎల్ సెంచరీని నమోదు చేశాడు. చివర్లో జేసన్ హోల్డర్ 10 బంతుల్లో 23 పరుగులు చేసి జట్టు స్కోరును 200 దాటించాడు. 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ వెన్నెముకగా నిలిచాడు. వాషింగ్టన్ సుందర్ చేతిలో డకౌట్ గండం నుంచి తప్పించుకున్న కోహ్లీ.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. కేవలం 44 బంతుల్లోనే 81 పరుగులు బాది జట్టును విజయం అంచులకు చేర్చాడు. కోహ్లీ ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురవడంతో గుజరాత్ బౌలర్లు నిస్సహాయంగా ఉండిపోయారు. ఆర్సీబీ ఈ లక్ష్యాన్ని 19వ ఓవర్లోనే పూర్తి చేసి మరో అద్భుత విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బ్యాటింగ్ స్వర్గధామంగా భావించే చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ బౌలర్లు మరోసారి భారీగా పరుగులు సమర్పించుకోవడం ఆ జట్టు అభిమానులను నిరాశకు గురిచేసింది.

# నాగార్జున నమ్మకపోతే వర్మ కెరీర్ ముగిసిపోయేది : జేడీ చక్రవర్తి



టాలీవుడ్ నటుడు జేడీ చక్రవర్తి తాను నటించిన తాజా చిత్రం 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన సినీ కెరీర్‌ను మలుపు తిప్పిన 'శివ' సినిమా షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక అద్భుతమైన సంఘటనను గుర్తు చేసుకున్నారు.

"షూటింగ్ మొదటి రోజే ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేశారు. అప్పటి టాప్ ఫైట్ మాస్టర్ రాజు గారు టైర్లు కాల్చడం, పొగ ఎఫెక్ట్స్ వంటివి డిజైన్ చేశారు. కానీ అప్పుడే ఇండస్ట్రీకి పరిచయమవుతున్న ఆర్జీవీ... అవన్నీ వద్దని, తనకు నేచురల్‌గా కావాలని ముక్కుసూటిగా చెప్పేశారు.ఒక కొత్త దర్శకుడు అంతటి మాస్టర్ ఆలోచనను కాదనడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే హీరో నాగార్జున మాత్రం వర్మ ప్రతిభను నమ్మి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు, ఆ నమ్మకమే నేడు ఆర్జీవీని ఈ స్థాయిలో నిలబెట్టింది" అని జేడీ విశ్లేషించారు. లేకపోతే ఆయన కెరీర్ అప్పుడే ముగిసిపోయేదని అన్నారు. రామ్ గోపాల్ వర్మ ముక్కుసూటి మనిషి అని, ఎవరి అభిప్రాయాలకు లొంగకుండా తన విజన్‌తోనే సినిమాను తెరకెక్కించే వారని జేడీ కొనియాడారు.

# 'నా పేరు కరసామి'..

## పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ధనుష్ 'కర' టీజర్ రిలీజ్




విలక్షణ నటుడు ధనుష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కర'. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమా కథాంశాన్ని, హీరో పాత్ర తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. "పంటో.. గడ్డో, పాపమో.. పుణ్యమో, తను నాటింది.. తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది. అంత కంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి. నా పేరు కరసామి" అంటూ ధనుష్ చెప్పే సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి. తనపై పడిన నిందను తుడిచివేసి, తన వారిని కాపాడుకునే ఓ యువకుడి ప్రయాణమే ఈ సినిమా అని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్ పాత్ర పోషిస్తున్న ధనుష్, ఇందులో పలు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఒకవైపు సమస్యలతో సతమతమయ్యే యువకుడిగా, మరోవైపు ఎమోషన్స్‌ను అదుపులో పెట్టుకున్న పరిణతి చెందిన వ్యక్తిగా ఆయన నటనలో వేరియేషన్స్ ఆకట్టుకోనున్నాయి.కుష్మిత గణేష్ సమర్పణలో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ధనుష్ సరసన 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగింది.

# నిర్మాతగా కొత్త అవతారం?



విరూపాక్ష వంటి బ్లాక్‌బస్టర్ విజయంతో ఫుల్ జోష్‌లోకి వచ్చిన హీరో సాయి దుర్గ తేజ్, ఆ తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తేజ్ తన కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న సం బరాల ఏటి గట్టు చిత్ర షూటిం గ్‌లో బిజీగా ఉన్నా రు. దాదాపు ఏడాది కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా కథ ఎంపిక నుంచి క్యారెక్టరైజేషన్, ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వరకు ప్రతి అంశంలోనూ తేజ్ కష్టపడుతున్నాడని తెలిసింది. హీరో సాయి దుర్గ తేజ్ చేతిలో ఇప్పటికే పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు సుజీత్‌తో పాటు సందీప్ తో కూడా కొత్త సినిమాలు చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. వీటితో పాటు మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని వినికిడి. సంబరాల ఏటి గట్టు విడుదలైన వెంటనే ఆ కొత్త ప్రాజెక్టులపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఇక నటుడిగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడా మారేందుకు ఆయన సిద్ధమవుతున్న ట్లు సమాచారం. విజయ్ దుర్గ ప్రొడక్షన్స్ పేరుతో కొత్త బ్యానర్ ప్రారంభించేందుకు తేజ్ రెడీ అవుతున్నారట. త్వరలోనే ఆ నిర్మాణ సంస్థపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలిసింది. ఆ బ్యానర్ మొదటి సినిమాలో తేజ్ స్వయంగా హీరోగా నటిస్తారా? లేక కొత్త టాలెంట్ ను ప్రోత్సహించేందుకు నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నారా? అన్నది తెలియాల్సి ఉంది.

# అక్షయ కుమార్ కుమార్తెకు లైంగిక వేధింపులు.. ఒకరి అరెస్ట్



బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ కుమార్ కుమార్తెకు లైంగిక వేధింపుల కేసులో మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని మహారాష్ట్ర సైబర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు యశస్వీ మీడియాకు వెల్లడించారు. తన కుమార్తె వేధింపులకు గురవుతున్నట్లు అక్షయ్ కుమర్ స్వయంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ధైర్యంగా తనకు ఎదురైన ఇబ్బందిని చెప్పడం వల్లే నిందితుడిని పట్టుకోవడం సాధ్యమందని తెలిపారు.


గతేడాది అక్టోబర్‌లో ముంబై పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అక్షయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ గురించి అక్షయ్ మాట్లాడుతూ.. తన ఇంట్లో జరిగిన ఓ ఘటన గురించి తెలిపారు. తన కుమార్తె ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడుతుండగా.. గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆమెకు అసభ్యకరంగా మెసేజ్ చేశాడని అన్నారు. ఆమె న్యూడ్ ఫోటోలను పంపించాలని అతను అడిగాడని పేర్కొన్నారు. ఈ విషయం అక్షయ్ కుమార్తె ఇంట్లో చెప్పడంతో వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించేలా సైబర్ ఎడ్యుకేషన్‌ను వీక్లీ సబ్జెక్ట్‌గా పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.



# స్టైలిష్ లుక్ లో తమన్నా..

బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానులతో టచ్ లో ఉండేందుకు ఆమె ఎప్పటికప్పుడు సోషల్ మీడియా లో ఫోటోలు, అభిప్రాయాలు పంచుకుంటూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు, పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జరిగిన +ూ అత్యంత ప్రభావవంతమైన యువ భారతీయులు 2026 అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా, ఆ ఎక్స్పీరియన్స్ ను అభిమానులతో పంచుకున్నారు. ఆ సందర్భంగా ఆమె రాసుకొచ్చిన ఎమోషనల్ కామెంట్స్ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. ఆ ఈవెంట్ లో ఉన్న ఎన్విరాన్మెంట్, సహచరుల మధ్య ఉన్న అనుబంధం తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొంది.'ఆ రాత్రి ఇప్పటికీ నా మనసులో ఉంది. అందరూ ఒకరికి ఒకరు సపోర్ట్ చేస్తూ, నిజమైన ఆనందాన్ని పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్న వ్యక్తుల ప్రయాణాలను చూసి గర్వంగా అనిపించింది' అని ఆమె తన పోస్ట్ లో తెలిపారు. సహచరులు ఒకరిని ఒకరు అభినందించుకోవడం, ఎంకరేజ్ చేసుకోవడం వంటి అంశాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని వెల్లడించారు తమన్నా. అలాగే ఆ రోజు తాను ఎలా రెడీ అయ్యారో అమ్మడు వివరించారు. సాధారణంగా తొందరపడే తనకు, ఈసారి మాత్రం ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా రెడీ అయ్యానని చెప్పింది. డ్రెస్సింగ్ నుంచి స్టైలింగ్ వరకు ప్రతి చిన్న విషయానికీ ఇంపార్టెన్స్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఆ ప్రాసెస్ ను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపింది. ఆ ఈవెంట్ లో తమన్నా ధరించిన డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పెద్ది.. ఆ డేట్ వెనుక ఎన్నో ఆలోచనలు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్లో వస్తున్న 'పెద్ది' చిత్రంపై అంచనాలు భారీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుండి రిలీజ్ డేట్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట జూన్ 4న సినిమా వస్తుందని ప్రచారం జరిగినా, లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం మేకర్స్ మరో డేట్‌ను ఖరారు చేశారు. కేవలం సెంటిమెంట్ కోసం కాకుండా, పక్కా బిజినెస్ లెక్కలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డేట్ మార్పు వెనుక ఉన్న అసలు కారణాలు ఇప్పుడు ఫిల్మ్ నగర్ లో ఆసక్తికరంగా మారాయి. అసలు విషయం ఏంటంటే, 'పెద్ది' సినిమాను జూన్ 25న విడుదల చేయడానికి చిత్ర బృందం మొగ్గు చూపుతోంది. జూన్ మొదటి వారంలో స్కూళ్లు రీఓపెన్ అయ్యే హడావిడి ఉండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు రావడం కష్టమని భావించి జూన్ 4 ఆప్షన్‌ను పక్కన పెట్టారు. అదే 25వ తేదీ అయితే నెలాఖరు కావడంతో పాటు శాలరీలు పడే టైమ్, దీనివల్ల ఓపెనింగ్స్‌కు ప్లస్ అవుతుంది. అంతేకాకుండా యూఎస్ మార్కెట్‌లో జూలై వీకెండ్ అడ్వాంటేజ్ కూడా ఈ సినిమాకు కలిసి వస్తుంది. ఓవర్సీస్ వసూళ్లపై కన్నేసిన చరణ్ టీమ్, ఈ లాంగ్ రన్ స్ట్రాటజీతోనే జూన్ 25ను లాక్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే 90 శాతం చిత్రీకరణ పూర్తవ్వగా, మే మొదటి వారంలో శ్రుతి హాసన్‌తో ఒక స్పెషల్ ఐటెం సాంగ్ షూట్ చేయబోతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో విశేషం. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ కథ బి, సి సెంటర్ల ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు. ల్ అందుకే ప్రమోషన్లకు కూడా తగినంత సమయం దొరికేలా జూన్ నెలాఖరును ఎంచుకున్నారు.

వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నాయి. రామ్ చరణ్‌కు 'ఆర్ఆర్ఆర్' తర్వాత గ్లోబల్ మార్కెట్ పెరిగినప్పటికీ, సోలో హీరోగా తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపిం చుకోవాల్సిన అవసరం ఉంది. బుచ్చిబాబు తన మార్క్ సెన్సిబిలిటీస్‌తో ఈ కథను చాలా ఇంటెన్సివ్ గా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. రెహమాన్ ఇచ్చే మ్యూజిక్, సినిమాలో ఉండే ఎమోషనల్ సీన్లు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని ఇస్తాయని టాక్. డిస్ట్రిబ్యూటర్లకు కూడా జూన్ 25 సేఫ్ డేట్ అని అనిపించడంతో, అందరూ ఈ డేట్‌కే ఓటు వేశారు. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి 'పెద్ది' రిలీజ్ విషయంలో మేకర్స్ చాలా తెలివిగా అడుగులు వేస్తున్నారు. కేవలం హడావిడిగా సినిమాను థియేటర్లలోకి తీసుకురాకుండా, వసూళ్లు వచ్చే అవకాశం ఉన్న సమయాన్ని ఎంచుకున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్యాచ్ వర్క్ కూడా ఫినిష్ చేస్తే, జూన్ లో చరణ్ మాస్ హడావుడి మొదలవ్వడం ఖాయం.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com